# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజూల దాసు

తెలంగాణ మంగళవారం, 03 - జూన్ - 2025 సంపుటి : 16 సంచిక : 308 పేజీలు 08 వెల : 6/-


# పాలనంటే నల్లేరు మీద నడక కాదు

- 2047 నాటికి అగ్రగామి రాష్ట్రంగా తెలంగాణ
- జీడీపీలో 10 శాతం వాటా
- మూడు ట్రిలియన్ల ఎకానమీ లక్ష్యం
- రాష్ట్రావతరణ దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పాలనంటే నల్లేరు మీద నడక కాదు. గతంలోని తప్పులను సరిదిద్దుతున్నాం. రాష్ట్రాన్ని గాడిలో పెట్టాల్సిన బాధ్యత మాపై ఉంది. ప్రజల ఆకాంక్షలే మా ప్రభుత్వ ఎజెండా. 2047 నాటికి అగ్రగామి రాష్ట్రంగా తెలంగాణను నిలబెట్టాలి. జీడీపీలో 10 శాతం వాటా%ొ% 3 ట్రిలియన్ల ఎకానమీ సాధించడమే మా ప్రభుత్వ లక్ష్యాలు%ొ% ” అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందులో భాగంగా తెలంగాణ రైజింగ్ పేరుతో విజన్ డాక్యుమెంట్‌ను తీసుకొచ్చి రంగాల వారీగా విధానాలను ప్రకటిస్తున్న విషయాలను ఆయన గుర్తుచేశారు. రాష్ట్రాన్ని ఆదర్శ రాజకీయాలకు, అభివృద్ధికి మార్గదర్శకంగా నడుపుతున్నామని తెలిపారు. అలాంటి గొప్ప లక్ష్యం కోసం అందరం ఒక్కటిగా ముందుకెళ్దామని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. సోమవారం సికింద్రాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్స్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పరేడ్ గ్రౌండ్స్‌లోని సైనిక అమరవీరుల స్థూపం వద్ద ఆయన నివాళు లర్పించారు. అక్కడున్న సందర్శకుల పుస్తకంలో ఆయన సంతకం చేశారు. వేడుకలకు హాజరైన ముఖ్యమంత్రికి సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ డాక్టర్ జితేందర్ స్వాగతం పలికారు. అనంతరం సీఎం ఓపెన్ టాప్ జీప్‌లో పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. 19 మంది పోలీస్ సిబ్బందికి మెడల్ ఫర్ గ్యాలంట్రీ, ఇద్దరికి రాష్ట్రపతి మెడల్‌ను, 11 మందికి మెడల్స్‌ను అందజేశారు. తొమ్మది మంది కవులు, కళాకారులు, పాత్రికేయ ప్రముఖులకు, వారి కుటుంబ సభ్యులకు రూ.కోటి చొప్పున నగదు పురస్కారాలను అందజేశారు. అమరవీరులకు నివాళులర్పించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా జపాన్‌లోని కితక్యూషూ సిటీ మేయర్ కజుహిసా టకేచీ హాజరయ్యారు. వేడుకల సందర్భంగా పరేడ్ గ్రౌండ్‌లో సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు, సోనియాగాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రం ఆవిర్భవించి పదేండ్లు గడిచినా ఆకాంక్షలు నెరవేరక ప్రజలు ఆధిపత్యాన్ని తిరస్కరించి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని చెప్పారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే క్రమంలో అప్పటికే అస్తవ్యస్తమైన ఆర్థిక వ్యవస్థ, నిర్వీర్యమైన వ్యవస్థల్లో జరిగిన తప్పులను సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెట్టడాన్ని బాధ్యతగా స్వీకరించినట్టు తెలిపారు. జనం ఆశలే ప్రజా ప్రభుత్వ ఎజెండాగా తెలంగాణ పునర్నిర్మాణం దిశగా ప్రయత్నిస్తూ ముందుకు కదులుతున్నామన్నారు. ప్రజల ఆలోచనే తమ ఆచరణ అని సీఎం స్పష్టం చేశారు. యూనివర్సిటీల వీసీల నియామకం, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన, పోటీ పరీక్షల నిర్వహణ, విద్యా కమిషన్, వ్యవసాయ కమిషన్ ఏర్పాటు, సమాచార కమిషనర్లు, లోకాయుక్త, హెచ్‌ఆర్సీ సభ్యులను నియమించుకుని, వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేసేలా చర్యలు తీసుకున్నామని సీఎం తెలిపారు. ”ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తొలి ఏడాదిలోనే రూ.21 వేల కోట్లు సున్నా వడ్డీ రుణాలను పంపిణీ చేశాం. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించే పనులను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగించాం. మహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం. పెట్రోల్ బంకులు, పాఠశాలల నిర్వహణ, యూనిఫాంల కుట్టుపనితో పాటు మహిళా శక్తి క్యాంటీన్లను నిర్వహించేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. తాము తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించేందుకు అంతర్జాతీయ మార్కెట్‌లో మహిళా సంఘాలు పోటీ పడేలా హైటెక్ సిటీ పక్కన శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్లను ఏర్పాటు చేశాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాకుండా ఆ బస్సులకు వారిని యజమానులుగా మార్చేందుకు వీలుగా మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి.. ఆర్టీసీకి అద్దెకు ఇప్పిస్తున్నాం. ఇప్పటికే 150 బస్సులను వారికి అందజేశాం. మిగిలిన 450 బస్సులను త్వరలో అందజేస్తాం. మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500కే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నాం%ొ% ” అని సీఎం తెలిపారు. రాష్ట్రంలో స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు క్యూఆర్ కోడ్‌తో కూడిన ప్రత్యేక కార్డులు అందజేసి, వారికి ప్రతీ సంవత్సరం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ వివరాలతో పాటు పూర్తి వివరాలను ఆ కార్డులో పొందుపరచనున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఎనిమిది నెలల్లో 25,35,964 మంది రైతులకు రూ.20,617 కోట్లు రుణమాఫీ చేసినట్టు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.15,333 కోట్లతో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, పెట్టుబడి సాయం ఎకరాకు రూ.12 వేలకు పెంపు, భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబానికి ఏడాదికి రూ.12వేలు అందిస్తున్నామని ఆయన గుర్తుచేశారు.

## కవులు, కళాకారులు, సాహితీవేత్తలకు నగదు పురస్కారం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఎనిమిది మందికి కోటి రూపాయల నగదు పురస్కారాన్ని సీఎం రేవంత్ రెడ్డి అందజేశారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజల గుండెల్లో నిలిచిన కవులు, కళాకారులు, సాహితీవేత్తలు తొమ్మిది మందికి కోటి రూపాయల నగదు పురస్కారం అందిస్తామని తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ మేరకు సోమవారం రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా పెరేడ్ గ్రౌండ్స్‌లో సీఎం వారికి చెక్కులను అందజేశారు. ఎక్కా యాదగిరి రావు, అందెశ్రీ, సుద్దాల అశోక్ తేజ, జయరాజు, పాశం యాదగిరి నేరుగా పురస్కారాన్ని అందుకోగా, దివంగత గూడ అంజయ్య, గద్దర్, నగదు పురస్కారాన్ని వారి కుటుంబ సభ్యులు అందుకున్నారు. విదేశీ పర్యటనలో ఉన్న గోరటి వెంకన్న తరపున ఆయన కూతురు పురస్కారాన్ని స్వీకరించారు. బండి యాదగిరి కుటుంబ సభ్యులు అందుబాటులోకి రాకపోవడంతో వారికి రూ. కోటి నగదు పురస్కారాన్ని వేడుకల్లో అందజేయలేదు.

## 11న కాళేశ్వరం కమిషన్ విచారణకు కేసీఆర్

### అంతకు ముందే హాజరు కానున్న హరీశ్‌రావు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



కాళేశ్వరం న్యాయ కమిషన్ విచారణను దీటుగా ఎదుర్కోవాలని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నిర్ణయించుకున్నారు. అందుకు సన్నద్ధమవుతున్నారు. న్యాయ కమిషన్ చైర్మెన్ పీసీ ఘోష్ ఈనెల 5న విచారణకు హాజరుకావాలం టూ వారం రోజుల క్రితమే కేసీఆర్‌కు నోటీసులు జారీ చేశారు. దీనికి ఆయన అదనపు సమయం కావాలనీ, వచ్చే11వ తేదీన వస్తానని చేసిన విజ్ఞప్తి కి కమిషన్ అంగీకరించింది. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ ఇప్పటికే పలుమార్లు పార్టీ నాయకులతో అంతర్గ తంగా మంతనాలు జరిపారు. ప్రధానంగా కాళేశ్వరం నిర్మాణ సమయంలో నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్న అల్లుడు తన్నీరు హరీశ్‌రావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కుమారుడైన కే.తారకరామారవుతోనూ ఓ దఫా చర్చించారు. అలాగే న్యాయవాదులు, ఇతర నీటిపారుదలరంగ నిపుణులతో ఎర్రవల్లి ఫామ్‌హౌజ్‌లో చర్చలు సాగు తున్నట్టు సమాచారం.

## “కేసీఆర్ ది జై తెలంగాణ.. రేవంత్ రెడ్డి ది నై తెలంగాణ”



3లో..

## అమరవీరుల త్యాగాల ఫలితం రాష్ట్రం ఏర్పాటు



10లో..

## మిస్‌వరల్డ్-2025 విజేతలకు గవర్నర్ తేనీటి విందు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాజ్‌భవన్‌లో మిస్‌వరల్డ్-2025 పోటీల విజేతలకు అభినందన కార్యక్రమం సోమవారం చేపట్టారు. విజేతలకు గవర్నర్ జిష్టుదేవ్ వర్మ తేనీటి విందు ఇచ్చారు. మిస్ వరల్డ్ ఓపల్ సుచాతా చుయాంగ్ శ్రీ(థాయిలాండ్), ఆఫ్రికా కాంటినెంటల్ విజేత ఈథియోపియా హస్సెట్ దేరేజే, యూరప్ కాంటినెం టల్ విజేత మజ క్లాజ్డా (పోలాండ్), అమెరికన్- కరీబియన్ కాంటినెంటల్ విజేత ఆరెల్ల జోఅచ్చిమ్ (మార్టినిక్) తదితరులు పాల్గొన్నారు. వారిని గిరిజన సాంప్రదాయ నృత్యాలతో ఆహ్వానించారు. గిరిజనులు తయారుచేసిన అటవీ ఆకులతో రూపొందించిన స్వాగత వేదిక వద్ద విజేతలు ఫొటో షూట్‌లో పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ విజేతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, పలువురు సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

పేదల సంక్షేమం, ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ప్రజా పాలన అందిస్తున్నామని డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం ఖమ్మంలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉదయం ముఖ్య అతిథి అమర వీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో పోలీసు గౌరవవందనం స్వీకరించి జాతీయ పతాకావిష్కరణ చేసి తన సందేశాన్ని ప్రజలకు తెలిపారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని, భారత దేశంలోనే, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు

మిగతా 10లో..

## అర్హులైన ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు



6లో..

రైతు సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం పని చేస్తుంది

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

TIMES OF VARTHA (03-06-2025)MADKMA_nelgiri main pages (13-02).qxd 6/3/2025 4:08 AM Page 2

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## గాంధారిలో పర్యావరణ వారోత్సవాలు

### మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు పిలుపు!




టైమ్స్ ఆఫ్ వార్త – గాంధారి

ప్రకృతికి పట్టం కడుతూ, పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను చాటిచెబుతూ గాంధారి మండల కేంద్రంలో సోమవారం అటవీశాఖ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ వారోత్సవాలు నిర్వహించినట్లు అటవీ శాఖ అధికారిని హేమలత తెలిపారు. ఈ సందర్భంగా మండల అటవీశాఖ అధికారిణి హేమలత మాట్లాడుతూ,..పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఉద్ఘాటించారు. “మనం పీల్చే గాలి, తాగే నీరు, తినే ఆహారం... అన్నీ ప్రకృతి ప్రసాదించినవే. అటువంటి ప్రకృతిని కాపాడుకోవడం మనందరి విధి,” ఆమె అన్నారు. మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, చెరువులు, నదులను కాలుష్య రహితంగా ఉంచడం వంటి చిన్న చిన్న పనులు కూడా పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదపడతాయని ఆమె వివరించారు. ఈ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని వివిధ ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమాలు, పర్యావరణ అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది తో పాటు స్థానిక ప్రజలు,ప్రజ ప్రతినిధులు, స్థానిక నాయకులు, ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ గ్రామ పంచాయతీలో రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ విజయరాజు,గ్రామ కార్యదర్శి బి చిరంజీవి, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, గ్రామ పెద్దలు వంకాయలపాటి సత్యనారాయణ, ఆలస్యం బసవయ్య, ఎల్లంపల్లి సతీష్, నెల్లూరి రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళల విజ్ఞప్తికి స్పందించిన భట్టి



టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి చింతకాని గ్రామ ప్రజలు చింతకాని మండల కేంద్రానికి బస్సు ని తిరిగి ప్రారంభించాలని విజ్ఞప్తి చేసిన మహిళలు భట్టి వెంటనే సానుకూలంగా స్పందించి ఖమ్మం ఆర్టీసీ ఆర్ ఎం ఓకి ఫోన్ లైన్ లో మాట్లాడి చింతకాని మండల కేంద్రానికి బస్సును తిరిగి ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు.మంగళవారం నుంచి ఖమ్మం వయా చింతకాని మధిర వరకు తిరిగి ప్రారంభిస్తామని వారు తెలిపారు.

## రైతు వేదికలలో ఆవతరణ దినోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండలంలోని రైతు వేదికల వద్ద అవతరణ దినోత్సవాలు ఘనంగా జరిగినాయి .. చింతకాని రైతు వేదిక వద్ద ఏవో మానస, నాగులవంచ వేదిక వద్ద విస్తరణాధికారి కళ్యాణి జాతీయ జెండాను ఎగరవేసినారు. కార్యక్రమంలో రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, ఆలస్యం బసవయ్య, నెల్లూరు రమేష్, ఎల్లంపల్లి సతీష్ ,కోలేటి పెద్ద బ్రహ్మం , ఆలస్యం వెంకట్రావు ,రామారావు, పొన్నం రామారావు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మండలంలోని మత్కేపల్లి గ్రామానికి చెందిన చెందిననర్సింశెట్టి నవీన 60,000, రాజ్యం రేణుక 30,000, బండి అరుణ 17,500, వలమల నరేష్ 16,000 చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచం కోటేశ్వరరావు. కార్యక్రమంలో మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బందెల నాగార్జున, మండల ఉపాధ్యక్షుడు బొల్లకొండ రామారావు , ఉపాధ్యక్షుడు నర్సింశెట్టి దేవేంద్రరావు, సొసైటీ డైరెక్టర్ వల్లమల రామారావు ,యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గోద ప్రసాద్ , నర్సింశెట్టి చలమయ్య, గోద వెంకన్న, బొల్లికొండ వెంకటనారాయణ, బండి నారాయణ ,తిరుపతి సంజీవరావు, నర్సింశెట్టి కోటేశ్వరరావు ,బండి నాగేశ్వరరావు నర్సింశెట్టి చలమయ్య తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ పేదలకు హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ అండ..

- పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఉచిత మెగా వైద్య శిబిరం..
- అభివృద్ధి సంక్షేమం తో పాటు పేదల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి
- సీజనల్ వ్యాధులను, కరోనా మహమ్మరిని
- అంతమొందించేందుకే ముందస్తు వైద్య ఉచిత శిబిరాలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి..



టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

గ్రామీణ పేదలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్టు అండగా ఉంటుందని ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి, ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డిలు అన్నారు. ఆదివారం పాలకుర్తి నియోజకవర్గం లోని మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హనుమండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హనుమకొండలోని అజర సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా పాలకుర్తి నియోజకవర్గం ప్రజల సేవలో హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ పనిచేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంత పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని దృఢ సంకల్పంతో తోరూరులో ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆసుపత్రిని నిర్మించామని అన్నారు. పేదల ఆరోగ్యమే లక్ష్యంగా చారిటబుల్ ట్రస్ట్ కృషి చేస్తుందని వివరించారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యల్లో భాగంగా సీజనల్ వ్యాధుల నివారణకు, కరోనా మహమ్మరిని కట్టడి చేసేందుకు, దీర్ఘకాలిక వ్యాధులను అంతమొందించేందుకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు అండగా నిలిచేందుకు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మేఘ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమంలో అగ్రభాగాన నిలిచేందుకు కృషి చేయడంతో పాటు పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే దృఢ సంకల్పంతో వైద్యులు, అజర ఆసుపత్రి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. వైద్య శిబిరంలో బిపి, షుగర్ లతోపాటు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించడంలో ఉచిత మెగా వైద్య శిబిరం దోహదపడిందని తెలిపారు. ఆరోగ్యవంతమైన నియోజకవర్గంగా పాలకుర్తిని తీర్చి దిద్దుతామని ప్రజలకు భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలోని ప్రజలు వైద్యుల సూచనలను పాటించి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేసేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. తొర్రూరు పట్టణంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణంతోపాటు పాలకుర్తిలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ద్వారా మంజూరు చేయించుకున్నామని తెలిపారు. ఉచిత మెగా వైద్య శిబిరానికి సహాయ సహకారాలు అందించిన అజారా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యంతో పాటు వైద్యులను అభినందించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ బి శివ సుబ్రహ్మణ్యం, డాక్టర్ బి సత్య కిరణ్, డాక్టర్ సమర్థ రెడ్డి, డాక్టర్ వీరయ్య, డాక్టర్ నీరజ, డాక్టర్ మమత, డాక్టర్ యాదగిరి రెడ్డిలతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## భూభారతి పై అవగాహన సదస్సులు..

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

భూభారతి అవగాహన సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని బోధన్ తహసీల్దార్ విఠల్, సాలూర తహసీల్దార్ శశి భూషణ్ లు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూభారతి చట్టంలో నేటి నుండి ఈ నెల 20వరకు బోధన్ మండలంతో పాటు సాలురా మండలాల లోని ఆయా గ్రామాలలో నిర్వహిస్తున్న సదస్సులో భూ సంబంధిత సమస్యలు ఉన్న రైతులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని రైతులకు తహసీల్దార్లు సూచించారు.





## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

- ప్రొఫెసర్ జయశంకర్ ను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలి : బీపీ నాయక్
- ఆపరేషన్ కగర్ సరైన చర్య కాదు, ప్రభుత్వాలు శాంతి చర్చలు జరపాలి : తెల్లాకుల శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ పెద్దలతో కలిసి బీపీ నాయక్ పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి జాతీయ పతాకావిష్కరణ చేశారు. మాజీ గ్రామ సర్పంచ్ సైదా నాయక్, గ్రామ పెద్దలు, రాజకీయ నాయకులతో కలిసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బీపీ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ శుభ సందర్భంలో మన రాష్ట్రం యొక్క సంస్కృతి, చరిత్ర, ప్రజల ఐక్యతను గుండెల్లో నింపుకుందాం. తెలంగాణ అభివృద్ధి, సౌభాగ్యాలతో సరికొత్త శిఖరాలను అధిరోహించాలని ఆశిద్దాం అని అన్నారు. తెలంగాణ ఉద్యమ నేపథ్యం, జెంటిల్మెన్ అగ్రిమెంట్, ఇడ్లీ సాంబార్ గోబ్యాక్ ఉద్యమం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వంటి పలు కీలక ఘట్టాలను తెలియజేశారు. మలి దశ లో సకలజనుల సమ్మె, వంట వార్పు, రైలు రోకో లాంటి సబ్బండ వర్గాల కృషిని, ముఖ్యంగా ఉస్మానియా విద్యార్థుల పోరాటాలను కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి సహకరించిన మర్రి చెన్నారెడ్డి, కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రొఫెసర్ జయశంకర్ సార్, ప్రొఫెసర్ కోదండరాం, కెసిఆర్ లాంటి ఉద్యమకారుల కృషిని గుర్తు చేశారు.ఎంతోమంది అసువులు బాసిన విద్యార్థులను విద్యార్థి నాయకులను స్మరించుకున్నారు, ఈ సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు. చట్టబద్ధంగా నాలుగు కోట్ల మంది ప్రజల యొక్క కలలను నిజం చేసిన తల్లి సోనియమ్మని ప్రత్యేకంగా కొనియాడారు. అనితర కష్టసాధ్యమైన విద్యార్థి యొక్క బలిదానాలను, తెలంగాణ ప్రజల యొక్క ఆకాంక్షలను గుర్తించి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కచ్చితంగా కావాల్సిందేనని యూపీఏ ప్రభుత్వ నేతృత్వంలో రాష్ట్రం సిద్ధించినందుకు యావత్ తెలంగాణ లోకం మొత్తం సోనియాగాంధీకి రుణపడి ఉంటామని తెలియజేశారు. మండల సిపిఎం నాయకులు తెల్లాకుల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మోర్ల వంశీ లు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటానికి మద్దతు ఇచ్చిన కమ్యూనిస్టు సోదరులను రాష్ట్ర ఉద్యమకారులుగానే గుర్తించాలని ఆపరేషన్ కగార్ పేరుతో హింసను ప్రేరేపించడం సరైన నాయకత్వం కాదని విమర్శించారు. డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నక్సల్స్ తో చర్చలు జరిపి విజయం సాధించారని, చర్చలతోనే సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది తప్ప హింస మార్గం కాదని తెలియజేశారు. నూతనంగా ఏర్పడిన గ్రామ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు బానోతు జ్వాలా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల బాధలు తెలుసుకుని రూపాయి రూపాయి కూడపెట్టి ప్రజల కష్టాలు తీరుస్తుందని, ప్రతిపక్షాల విమర్శలకు లొంగిపోకుండా ప్రభుత్వానికి మద్దతుగా ఉండాలని గ్రామ అభివృద్ధిలో భాగమవ్వాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బండి వెంకటేశ్వర్లు, మరీదు శ్రీను, సిపిఎం పార్టీ గ్రామ అధ్యక్షులు ఉప్పర శ్రీను, బిజెపి నాయకులు గుగులోత్ నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోతు వేణు గోపాల్, మల్లెల ఉపేందర్, గంగుల గోపి,గుగులోత్ చందు,గంగుల శ్రీను, అరుణ్, ఆత్మకూరి నాగేశ్వరరావు పంచాయతీ సిబ్బంది తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సత్కారం..

టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నామవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి ఆంగ్ల మాధ్యమంలో మొదటిసారిగా పబ్లిక్ పరీక్షలు రాసిన విద్యార్థులందరూ 100% ఉత్తీర్ణత సాధించినందుకు ప్రత్యేకంగా అభినందనలు లభించాయి. ఈ విజయానికి ప్రధాన కారకులైన ఉపాధ్యాయ బృందాన్ని గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు ప్రశంసించారు. విద్యారంగంలో ఈ విజయాన్ని కొనసాగిస్తూ కొత్త విద్యాసంవత్సరంలో మరింత ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. త్వరలో ప్రారంభం కానున్న బడిబాట కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమష్టి భాగస్వామ్యంతో గ్రామంలో విద్యార్థుల నమోదుకు కృషి చేయనున్నామని హామీ ఇచ్చారు. ప్రైవేట్ పాఠశాలలకు అధిక ఖర్చు చెల్లిస్తూ విద్యను అందుకుంటున్న తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ఉచిత మరియు నాణ్యమైన విద్యా సౌకర్యాల గురించి వివరించి, వారి పిల్లలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని వారికి విజ్ఞప్తి చేయనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 518 మార్కులతో పాఠశాలలో మొదటి స్థానం మరియు మండలంలో మూడవ స్థానం సాధించిన విద్యార్థి చిరంజీవి పగడాల సంతోష్‌ను బొల్లికొండ రామారావు , ప్రత్యేకంగా అభినందించి ₹1116 నగదు బహుమతిని ప్రకటించారు.కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గండేపల్లి శ్రీనివాసరావు , నేతృత్వంలోఉపాధ్యాయులు అనిత, ఉమా మహేశ్వర్ రావు, సురేష్, నాగమణి, హసీనా, కవిత సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని జయప్రదం చేసిన ప్రతీ ఒక్కరికీ పాఠశాల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడమైనది.

## పాఠశాలల్లో అవతరణ దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని

మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో రాష్ట్ర అవతరణ దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఆయా పాఠశాలలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగరవేసినారు. కార్యక్రమాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, గ్రామస్తులు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు .నాగులవంచలో జరిగిన కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వరరావు, వలపర్ల కృష్ణ ,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, గ్రామ పెద్దలు వంకాయలపాటి సత్యనారాయణ, ఆలస్యం బసవయ్య ,నెల్లూరు రమేష్ , పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (03-06-2025)MADKMA_nelgiri main pages (13-02).qxd 6/3/2025 4:08 AM Page 3



## అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



ఉద్యమాలు, అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అమరవీరుల స్తూపం వద్ద ఉద్యమకారుడు గంగాధరి బాలరాజుతో కలిసి చిన్న గూడూరు మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు మీర్జా మోసిన్ బేగ్ అమరుల త్యాగాలను స్మరిస్తూ నివాళులర్పించారు. ఉద్యమకారుడు బాలరాజు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు అనేక ఉద్యమాలు చేశాడని ఈ సందర్భంగా గుర్తుకు తెచ్చారు.

## స్వరాష్ట్ర సాధనలో ప్రాణాలు త్యాగం చేసిన వారి కోసమే ఆవిర్భావ వేడుకలు

### స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్ధయ్య

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసి తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రాణ త్యాగం చేసిన వారిని స్మరించుకునేందుకే ఈ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్ధయ్య అన్నారు. స్థానిక మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్, దివ్యాంగ పాఠశాలలు, హెచ్ఐవి నివారణ కార్యక్రమాల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధయ్య పాల్గొని ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో ప్రాణం చేశారని అన్నారు. ఇందులో భాగంగా సుమారు 1200 మంది వారి జీవితాలను త్యాగం చేశారని, వారిని స్మరించుకొని వారి త్యాగాలను గుర్తు చేసుకోవడానికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహించుకుంటున్నామని ఆయన తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే అజెండాతో తెలంగాణ రాష్ట్ర వాదం గట్టిగా వినిపించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, నేడు తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ యువత స్వయం సమృద్ధి సాధించడానికి కృషి చేస్తుందని తెలిపారు. స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు నిర్వహించుకోవడం ఆనందదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కోశాధికారి శివప్రసన్న, అంధుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ ఎస్. జ్యోతి, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, లోకల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బాబా గౌడ్, వైస్ చైర్మన్ జీవన రావు, టి ఐ ప్రాజెక్టు మేనేజర్ బాలరాజు, ప్రమీల తదితరులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా దివ్యాంగ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వివిధ ప్రాజెక్టులలో పని చేసే సిబ్బందిని సన్మానించారు. సన్మానం పొందిన వారిలో ఉపాధ్యాయురాలు ఎస్. విమల, అన్విత కౌన్సిలర్, ఇంద్రాణి, రవిరాజ్, అవుట్ రీచ్ వర్కర్లు ఉన్నారు. అనంతరం స్నేహ సొసైటీ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులైన ఎస్. జ్యోతి, పి. రాజేశ్వరి, బాబా గౌడ్, జీవన్రావు, సిద్ధయ్య, ప్రమీల, బాలరాజు లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మానసిక దివ్యాంగుల పాఠశాల విద్యార్థులు, సిబ్బంది, అందుల ప్రత్యేక పాఠశాల విద్యార్థులు, సిబ్బంది, స్నేహ టి ఐ సిబ్బంది, హెచ్ఆర్జీలు పాల్గొన్నారు.

## డబుల్ రోడ్ పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన..



టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని

చింతకాని నుంచి కొణిజర్ల వరకు సింగల్ లైన్ ఆర్ అండ్ బి రోడ్డు ను 25 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్ గా విస్తరణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు..కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ,అధికారులు పాల్గొన్నారు.

## కెటిఎస్ విద్యార్థికి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు

టైమ్స్ ఆఫ్ వార్త –గాంధారి



గాంధారి మండలంలోని నేరల్ తండాకు చెందిన గోతి శ్రీనివాస్ ఇటీవలే వెలువడిన పరీక్షలలో రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినట్లు కే టి ఎస్ ప్రిన్సిపాల్ పరశురాం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ స్కూల్లో చదివిన పేద విద్యార్థికి రెండు ఉద్యోగాలు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ హరి సింగ్, సురత్రామ్, విజయ్ మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త – గాంధారి




తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గాంధారి మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేశారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ సాధన కోసం ఎంతో మంది త్యాగాలను స్మరించుకుంటూ, ప్రజలు ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు, అమరవీరులకు నివాళులర్పించడం, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి వాటితో గాంధారి పరిసరాలు సందడిగా మారాయి. ఈ వేడుకలు తెలంగాణ సాధించిన ప్రగతిని, భవిష్యత్తు ఆశయాలను గుర్తు చేస్తూ ప్రజల్లో నూతన ఉత్సాహాన్ని నింపాయి.ఈ కార్యక్రమంలో ప్రజ ప్రతినిధులు, గ్రామస్తులు, నాయకులు, యువకులు ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి 20 వరకు రెవెన్యూ సదస్సులు..

### ఎమ్మార్వో రేణుక చౌహాన్

టైమ్స్ ఆఫ్ వార్త –గాంధారి



రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త భూభారతి ఆర్ఓర్ చట్టం అమలుకు నేటి నుండి జూన్ 20వ తేదీ వరకు అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.ఈ మేరకు గాంధారి మండలంలో జూన్ 3 వ తేదీ జూన్ 20 వ తేదీ వరకు మండలం లోని వివిధ గ్రామాలలో నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించబడతాయని తాసిల్దార్ రేణుక చౌహాన్ తెలియజేశారు.జూన్ 3వ తేదీ నుండి జూన్ 20 తేదీ వరకు మండలంలోని వివిధ గ్రామాలలో నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించబడతాయని తహసీల్దార్ రేణుక చౌహన్ తెలియజేశారు.నేడు గాంధారి బంగారు వాడి, 4న పోతంగల్ కలాన్, పోతంగల్ కుర్దు,కాటేవాడి, 5న గుర్జాల్, వంద్రికల్, 6న ముద్దేలి, నర్సాపూర్, వెంకటాపూర్, 9న పేట్ సంగం, మతు సంగం, 10న గండిపేట్, సితాయపల్లి, 11న బ్రాహ్మణపల్లి,రామ్ లక్ష్మణ్ పల్లి, 12న గౌరారం, సర్వాపూర్, 13న చెన్నాపూర్, 16న దుర్గం, చేద్మల్, 17న నాగ్లూరు, నేరల్, 18న గుజ్జుల్, సోమారం, 19న తిప్పరం, బొప్పాజీవాడి, బూర్గుల్, కరక్వాడీ, జూన్ 20 తిమ్మాపూర్, జువ్వడి గ్రామాలలో రెవెన్యూ సదస్సులు ఉంటాయని, ఈ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకొని తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు.

## ఎడపల్లి మండలంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు..



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో,గ్రామ పంచాయతీల్లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు మండలస్థాయి, గ్రామస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు. పలు శాఖల కార్యాలయాల వద్ద తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండాలను ఆవిష్కరించారు.మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శంకర్,తహశీల్దార్ కార్యాలయం



వద్ద ఇంచార్జి తహశీల్దార్ దత్తాత్రి, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై వంశీకృష్ణ రెడ్డి, అలాగే మండల కేంద్రంలోని మంగల్పహాడ్ చౌరస్తాలో బిఆరెస్ నాయకులు,జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, సొసైటీల వద్ద సొసైటీ చైర్మన్లు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామాల సెక్రెటరీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జాతీయ జెండాలను ఆవిష్కరించి,తెలంగాణ రాష్ట్ర గీతాన్ని,జాతీయ గీతాన్ని ఆలపించారు.అలాగే తెలంగాణా అమర వీరులకు నివాళులు అర్పించారు. అనంతరం గ్రామస్తులకు అధికారులు, ప్రజాప్రతి నిధులు,నాయకులు మిఠాయిలు పంపిణీ చేశారు. తెలంగాణా రాష్ట్ర అవతరణ వేడుకలతో మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొంది.

## "కేసీఆర్ ది జై తెలంగాణ.. రేవంత్ రెడ్డి ది నై తెలంగాణ"

### 35 పార్టీలను ఒప్పించి రాష్ట్రాన్ని సాధించిన యోధుడు కెసిఆర్

### అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ అన్నదాతలపై లేదా..?

### రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





కేసీఆర్ నైజం జై తెలంగాణ అయితే రేవంత్ ఇజం నై తెలంగాణ అని బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ రూపం తెలంగాణ చిత్రపటం అని అభివర్ణించారు. 35 పార్టీలను ఒప్పించి రాష్ట్రాన్ని సాధించిన యోధుడు కేసీఆర్ అని, ఆయనను మించిన తెలంగాణ ఉద్యమకారుడు మరొకరు లేరని ఆయన చెప్పారు. ఉద్యమంలో యుద్ధనీతి, పాలనలో రాజనీతి కేసీఆర్ నీతి అని, ప్రజల కడుపు కొట్టడం కాంగ్రెస్ దుర్నీతి అని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ దేముడు, రాముడు కేసీఆరే అయితే తెలంగాణ లంకాసురుడు రేవంత్ అని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ అంటే ప్రతీఇంట్లో సంక్షేమం, ప్రతీ కంట్లోసంతోషమని,కాంగ్రెస్ అంటే ప్రతీ ఇంట్లో సంక్షోభం, ప్రతీ కంట్లో విషాదమని వ్యాఖ్యానించారు. అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ అన్నదాతలపై లేదా అని నిలదీశారు. పండిన పంటలు కొనవా..? రైతుల గోడు వినవా..? ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా..? దీన్నే ప్రజా పాలన అంటారా..? ఎక్కడ చూసినా రోడ్లపై ధాన్యం రాసులు, రైతన్న గోసలు కనిపిస్తుంటే అందాల పోటీల్లో మునిగిపోయారా..? రైతు భరోసా ఏమైంది, రైతు రుణమాఫీ తొండి చేసింద్రు, నా చెల్లెళ్ళకు ఇస్తానన్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కింద ఇస్తానన్న తులం బంగారం ఏమైందని నిప్పులు చెరిగారు. అన్నదాతలపై ఇంత అక్కసా రేవంత్ అని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ జెడ్పీ చైర్మన్ విఠల్ రావు, మాజీ నగర మేయర్ నీతు కిరణ్, బాజిరెడ్డి జగన్, ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసిలు, మాజీ ఎంపిపిలు, మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డఫోడిల్స్ పాఠశాలలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### అమరుల త్యాగాలను స్మరించుకుందాం

### డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరెందర్

### ఎన్ సి సి విద్యార్థులతో ప్రత్యక కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



అమరుల త్యాగాలను స్మరించుకుందాం అని డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరెందర్ అన్నారు.సోమవారం నర్సంపేట లోని డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరెందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఎన్ సి సి విద్యార్థులతో ప్రత్యక కార్యక్రమం ఏర్పాటు చేసి అమరుల త్యాగాలను స్మరించుకుంటు పాఠశాలలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులతో చెట్లను నాటి తెలంగాణ సంస్కృతి, దేశభక్తి ఉట్టిపడేలా విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి.ఈసందర్భంగా చింతల నరేందర్ మాట్లాడుతూ...తెలంగాణా అమరవీరుల త్యాగ పలితంగా తెలంగాణా రాష్ట్రం ఏర్పాటైందని, ఎంతో మంది తమ ప్రాణాలను సహితం లెక్క చేయకుండా తెలంగాణా రాష్ట్ర సాధనకు అలుపెరుగని కృషి చేసారని కోట్లాది ప్రజల ఆకాంక్ష లక్షలాది ఉద్యమకారుల పోరాటం.. వందలాది అమరుల చిరకాల స్వప్నం తెలంగాణ రాష్ట్ర అని విద్యార్థులకు అవగాహనా కల్పించారు. అనంతరం ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ ,డీన్ ఇందుమతి,ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్.డి విజయలక్ష్మి, శశికల,ఎన్ సి సి కేర్ టెకర్ వెంకటరత్నం,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త





తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం చిన్న గూడూరు మండలంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ కిరణ్ కుమార్, తహశీల్దార్ కార్యాలయం నందు, తహశీల్దార్ మహబూబ్ అలీ, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తో పాటుగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రైవేట్ పాఠశాలలో జెండా ఎగురవేసి తెలంగాణ విశిష్టతను వివరించారు. గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీ ఓ రజిని, ఏఎస్ఐ వెంకటయ్య, ఆర్ ఐ నారాయణ, పంచాయతీ కార్యదర్శి సోమన్న, లలిత, నగేష్, వీరేష్, భాస్కర్, యాకన్న అధికారులు తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
03-05-2025



# జీలుగు విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి
(పోతరాజు వెంకన్న)



రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి, డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించి జాతీయ జెండా జెండా ఆవిష్కరించారు. అనంతరం రైతులకు జీలుగు విత్తనాల బస్తాలు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ వానకాలం సీజన్‌కు సంబంధించి 50 శాతం సబ్సిడీపై పచ్చి రొట్టె(జీలుగ)విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. మండలానికి 3 టన్నులు జీలుగ విత్తనాలు వచ్చినట్లు తెలిపారు. 30 కిలోల జీలుగ విత్తనాల బస్తా మొత్తం ధర రూ. 4275 ఉండగా, 50 శాతం ప్రభుత్వ సబ్సిడీ పోగా, రైతు రూ. 2137 చెల్లించాలన్నారు. మండలంలో జీలుగ విత్తనాలు అవసరం ఉన్న రైతులు తమ పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని వచ్చి విత్తనాలు తీసుకోవాలని కోరారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ ఏడిఏ బాలకృష్ణ, ఏఈఓ సృజన, సొసైటీ వైస్ చైర్మన్ మొడెం శ్రీలత, సీఈఓ వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు యాదగిరి, మజీద్, బిక్షం రెడ్డి, రామ నరసమ్మ, ఈదప్ప, యాకయ్య, రవీందర్ రెడ్డి, సొసైటీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పోలీస్ సేవ పథకముకి ఎంపికైన యువ పోలీస్ ఆఫీసర్

### ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అంజపల్లి నాగమల్లు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజువెంకన్న)



నూతనకల్ మండల పరిధిలోని శిల్పకుంట్ల గ్రామానికి చెందిన అంజపెల్లి నాగమల్లు కు అభినందనలు తెలియపరుస్తున్న వారి మిత్రుడు అభిమానులు సంఘసంస్కర్తలు పలు సంఘాల ఉద్యోగస్తులు. వారు చేసే సహాయం మరువలేనిది అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పోలీస్ శాఖ ప్రకటించిన అవార్డులలో నూతనకల్ మండలం చిల్పకుంట్ల గ్రామానికి చెందిన అంజపల్లి నాగమల్లు సిటీ పోలీస్ ట్రాఫిక్ విభాగంలో ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్నారు. విధినిర్వహణలో తన సేవలను గుర్తించి పోలీస్ సేవ పథకము ప్రకటించింది. రోడ్డుప్రమాదబాదితులను హాస్పిటల్ కు చేర్చి సేవలుఅందించడం, హైదరాబాద్ లో అకాల వర్షాల వల్ల వచ్చే సమయంలో ప్రజలను రక్షించడం, కరోన సమయంలో వేలాది మందికి అన్నదానం చేయడం, ప్రజలకు తన పాట, మాట తో స్వయంగా అవగాహన కార్యక్రమాలు చేయడం వంటివి చేయడమే కాకుండా తన విధి నిర్వహణ లో తన నిజమైన అంకిత భావంతో పని చేయడం వల్ల ఈ అవార్డ్ రావడం మాకెంతో గర్వంగా ఉంది అన్నగారు....ఈ అవార్డ్ ప్రకటించడం పట్ల యావత్తు మీ అభిమాన లోకం, ప్రజలు, మీ శ్రేయోభిలాషులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల ప్రజలు వారికి హర్షం వ్యక్తం చేస్తున్నారు .

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలులో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణా రావు

### క్యాంపు కార్యాలయంలో జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కృష్ణా రావు..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవము సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు .. అనంతరం బాలనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి.. అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన ప్రాణాలకు తెగించి ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సంకల్ప బలమే ఆయుధంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా పదేళ్ల తన పరిపాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దారని.. అన్ని రంగాల్లోని కూడా దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది అనడంలో అతిశయోక్తి లేదని... ఇందుకు కెసిఆర్ శాంతిభద్రతల విషయంలో కానీ, నీటి ప్రాజెక్టులు, ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు , సంక్షేమ కార్యక్రమాలు ఇలా అన్ని రంగాల్లోని రాష్ట్రాన్ని ముందుకు నడిపిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అవతరణ దినోత్సవము సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి , పండాల సతీష్ గౌడ్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి..నాయకులు కార్యకర్తలు, మహిళ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## చిన్ననాటి స్నేహితురాలికి ఆర్థిక సాయం

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



నాగారం మండలం పసునూరు జడ్పీహెచ్ఎస్ 2001-2002 విద్యా సంవత్సరానికి చెందిన వేర్పుల రజిత భర్త సారయ్య గారు నెల రోజుల క్రితం చనిపోవడం జరిగింది. పదవ తరగతి స్నేహితులు రజిత కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి రూ. 40 వేలు ఆర్థిక సహాయం అంద చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాజుల అశోక్, అంజి, రవి, నరేష్, సోమలింగం, సతీష్, అంజయ్య, మాధవి, ఇందిరా, శశికళ, స్నేహితులు పాల్గొన్నారు.

## చింతకానికి ప్రత్యేక అంబులెన్స్ సదుపాయం కావాలని వినతి



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చింతకాని మండలంలో ఉన్నటువంటి స్థానిక ప్రభుత్వా ఆరోగ్య కేంద్రంలో ఉన్న ప్రధాన డాక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. చింతకాని మండలంలో గ్రామాల సంఖ్య ఎక్కువ, రైతు వారిగా విషపూరితమైన పాము కాటుకు గురైన వంటి ప్రజలక అంబులెన్స్ అందుబాటులో ఉండాలని ,అలాగే రోజురోజుకీ రోడ్డు ప్రమాద ఎక్కువగా జరుగుతున్నాయి. కాబట్టి వెంటనే సమస్యకి పరిష్కారం చూపించాలని చింతకానీ పార్టీ తరఫున కోరుతున్నాము . కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు గోదా మంగయ్య ,ఇమ్మడి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు పగడాల విగ్నేష్ ,చింతల కృష్ణ, బక్క సత్యమూర్తి ,సీనియర్ నాయకులుచెన్నూరి నాగచారి , సత్తెనపల్లి గోపి, పులి ప్రవీణ్, బక్క శీను, హరికృష్ణ ,నరసింహారావు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా విశదపరిచారు. ఈ వేడుకల్లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఎఫ్ఓ వికాస్ మీనా, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు. జిల్లా బాలభవన్, ఇతర డాన్స్ అకాడమీల కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. పేరిణి నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జిల్లా బాలభవన్ చిన్నారులు తల్లి భారతి వందనం గీతంపై నృత్య ప్రదర్శనతో పాటు ఆత్మ రక్షణ ఆవశ్యకతను చాటుతూ కర్రసాము విద్యను ప్రదర్శించారు. సతీష్ డ్యాన్స్ మాస్టర్ నేతృత్వంలో శివా ఆర్ట్స్ కళాకారులు పేరిణి నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. సిద్దార్థ కళాక్షేత్రం విద్యార్థులు శివస్తోత్రం పై సంప్రదాయ నృత్యాన్ని ప్రదర్శించారు. శివాని నాట్యాలయం చిన్నారులు గిరిజన సంస్కృతిని చాటేలా లంబాడా నృత్యంతో తమ ప్రతిభను చాటుకున్నారు. చైర్మన్ అనిల్ ఈరవత్రి, కలెక్టర్, సీ.పీ, ఇతర అధికారులు కళాకారుల వద్దకు వెళ్లి వారిని అభినందించి జ్ఞాపికలు బహూకరించారు. కాగా, జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో శకటాలను ప్రదర్శించారు. బీసీ సంక్షేమ శాఖ, గృహ నిర్మాణం, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, పౌర సరఫరాలు, వైద్యారోగ్యం, అగ్నిమాపక, రవాణా శాఖల శకటాలు పోటాపోటీగా ప్రదర్శనలో పాల్గొన్నాయి. రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తూ నిరంతర నిఘా కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ప్రవేశపెట్టిన డ్రోన్ వ్యవస్థను పరిచయం చేస్తూ ప్రయోగాత్మకంగా పనితీరును ప్రదర్శించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, అటవీ, పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమం, నీటి పారుదల, ఫిషరీస్, విద్యా శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథితో కలిసి కలెక్టర్ ఇతర అధికారులు స్టాళ్లను సందర్శించారు. రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త చంద్రుగొండ



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పునస్కరించుకొని సోమవారం చంద్రగొండ మండల వ్యాప్తంగా ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. రెవిన్యూ కార్యాలయంలో తాసిల్దార్ బి సంధ్యారాణి. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బయ్యారపు అశోక్, పోలీస్ స్టేషన్ లో ఎస్సై శివరామకృష్ణ, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కనకం తనూజా, విద్యుత్తు కేంద్రంలో ఏఈ ఎంఎల్ నరసింహారావు, ఐ సి డి ఓ కార్యాలయంలో సిడిపిఓ సలోమణి, రైతు వేదికలో అగ్రికల్చర్ ఏవో జి వినయ్, ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో రేంజర్ సిహెచ్ ఎల్లయ్య, రాజకీయ పార్టీల దిమ్మెల వద్ద ఆయా రాజకీయ పార్టీల నాయకులు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామపంచాయతీల కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు, జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ముందుగా జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని పాడారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సిఐ ముత్తు యాదవ్ జన్మదిన వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త-కూకట్ పల్లి



ఫతేనగర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ క్రాంతి ముదిరాజ్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్తు యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేయించి సి ఐ కి శాలువ తో సత్కరించి పూల గుచ్ఛాన్ని బహుకరించారు. అనంతరం సి ఐ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా, జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి సి ఐ ముత్తు యాదవ్ ధన్యవాదాలు తెలియచేశారు. కూకట్ పల్లిలో ప్రజా సంక్షేమం, శాంతి భద్రతలు కాపాడడంలో నా బాధ్యతను ఎల్లవేళల నిర్వర్తిస్తానని ఈ సందర్భంగా సి ఐ ముత్తు యాదవ్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విప్పిన్, నర్సింగ్ రావు, గోపిశెట్టి, కిట్టు, అరుణ్, సాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీ కార్యాలయంలో పతాకావిష్కరణ గావించిన కలెక్టర్





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జెడ్పీ సీఈఓ సాయాగౌడ్ తదితరులు పాల్గొన్నారు. కాగా, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## నవీపేట్ పంచాయతీ కార్యదర్శుల డీఎస్ఆర్ యాప్‌పై నిరసన..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / నవీపేట్



తెలంగాణ పంచాయత్ రాజ్ కమిషన్ కొత్తగా ప్రవేశపెట్టిన డీఎస్ఆర్ (డైలీ స్టేటస్ రిపోర్ట్) యాప్‌పై నవీపేట్ మండల పంచాయతీ కార్యదర్శులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు మే 24నుండి రాష్ట్ర వ్యాప్తంగా డీఎస్ఆర్ యాప్‌లో అటెండెన్స్ వేయడం, డీఎస్ఆర్ చేయడాన్ని నిలిపివేశారు. ఈమేరకు నవీపేట్ మండల పంచాయతీ కార్యదర్శులు మండల పంచాయతీ అధికారి రామకృష్ణకు సమర్పించిన వినతి పత్రంలో జేఏసి నాయకులు ప్రభుత్వంతో జరిపిన చర్చలలో స్పష్టమైన హామీ లభించలేదని పేర్కొన్నారు. ఈనేపథ్యంలో, రాష్ట్ర కమిటీ నుండి తదుపరి నిర్ణయం వచ్చేవరకు డీఎస్ఆర్ యాప్‌ను ఉపయోగించకూడదని నిర్ణయించినట్లు తెలిపారు. ఈమేరకు తాము డీఎస్ఆర్ యాప్‌కు వ్యతిరేకంగా తీర్మానిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు శ్రీకాంత్, రాజేష్, శ్రీకాంత్, ఖలీష, మాసూద్, కవిత, నవ్య, స్వర్ణలత, తదితరులు ఉన్నారు.

## బోధన్‌లో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు . సోమవారం బోధన్ పట్టణంలోని సబ్ కలెక్టర్, తహసిల్దార్, మున్సిపల్ కార్యాలయాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. తెలంగాణ ఉద్యమాన్ని గుర్తుచేసుకొని అమరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో, తహసిల్దార్ విట్టల్, మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.






since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

మంగళవారం,
03-05-2025




# స్వరాష్ట్రంలో ఎంతో అభివృద్ధి సాధించిన సింగరేణి

**ఏరియా జిఎం జి దేవేందర్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు గడిచిందని, స్వరాష్ట్రంలో సింగరేణి ఎంతో అభివృద్ధి సాధించిందని సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని సింగరేణి ఆధ్వర్యంలో సోమవారం ఏరియాలోని అన్ని గనులు, విభాగాలలో ఘనంగా నిర్వహించారు. సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ముందుగా రామకృష్ణాపూర్ పట్టణంలోని ఠాగూర్ స్టేడియంలో ఏరియా జిఎం జి దేవేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, అనంతరం రామకృష్ణాపూర్ సూపర్ బజార్ సెంటర్ వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహం వద్దకు చేరుకొని, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, రామాలయం చౌరస్తాలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం మందమర్రి పట్టణంలోని ఏరియా జిఎం కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి అనంతరం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరై ముందుగా జాతీయ జెండా ఆవిష్కరణ నిర్వహించి, ప్రొఫెసర్ జయశంకర్, అమరవీరుల స్థూపం, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముందుగా పట్టణ ప్రజలకు, అధికారులకు, ఉద్యోగులకు,



సింగరేణితో ప్రత్యక్షంగా, పరోక్షంగా సంబంధం ఉన్న ప్రతి ఒక్కరికి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, వారిని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకై సకల జనుల సమ్మెలో పాల్గొని, రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సింగరేణి ఉద్యోగుల పాత్ర చాలా కీలకమైనదన్నారు. సింగరేణి ఉద్యోగులు మరింత ఉత్సాహంతో సింగరేణి అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డివైపిఎం ఎండి ఆసిఫ్, ఎస్ అండ్ పిసి ఎస్ఎస్ఓ రవి, సింగరేణి అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణపై అవగాహన ర్యాలీ..




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ఫ్లెక్సీలు,ప్లకార్డులతో ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో ర్యాలీ చేపట్టి.అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ,డి ఈ యోగేష్, ఐకెపి శ్రీనివాస్, వార్డు ప్రత్యేక అధికారులు, వివిధ పార్టీల నాయకులు పట్టణ ప్రజలు, మున్సిపల్,ఐకేపి సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన ప్రజాప్రతినిధులు, అధికారులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల అమరవీరుల స్మారక స్థూపం వద్ద రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అమరవీరుల త్యాగాల పునాదులపై, పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని చైర్మన్ అనిల్ ఈరవత్రి అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల స్ఫూర్తితో తెలంగాణ ప్రగతిలో అన్ని వర్గాల ప్రజలు మమేకం కావాలని పిలుపునిచ్చారు.

# జగన్నాథపురంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండల పరిధిలోని జగన్నాథపురం పంచాయతీ కార్యాలయం రైతు వేదిక నందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామ కార్యదర్శి చామర్తి కృష్ణమాచారి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.కార్యక్రమంలో ఏవో మానస,ఎ ఈవో కార్తీక్,మాజీ ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, గ్రామ శాఖ అధ్యక్షులు అరువూరి వెంకటేశ్వర్లు,తోటకూరి హరీష్, తన్నీరు పుల్లారావు, సింగ్ కిషోర్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెట్టల కృష్ణ, గ్రామ ఉపాధ్యక్షులు యర్రమాల ప్రసాద్, గమిడి ప్రసాద్, కాశీమల లక్ష్మణ్, యరమాల రామనాథం,వజ్రాల రామ్మూర్తి, అంగన్వాడి టీచర్ కాసిమాల వెంకమ్మ, ఆయా పద్మ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి గోదా సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి 16వ వార్షిక బ్రహ్మోత్సవాలు..

**కళ్యాణం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఇంచార్జి బండి రమేష్...**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం భరత్ నగర్ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 16వ వార్షిక బ్రహ్మోత్సవాలు గత వారం రోజులుగా ఘనంగా జరిగాయి. సోమవారం స్వామివారి కళ్యాణం ఆలయ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నాగిరెడ్డి ఆధ్వర్యంలో కడు రమణీయంగా జరిగింది .ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారి కల్యాణంలో పాల్గొన్నారు. వేద పండితుల ఆశీర్వాదం పొందారు. నిర్వాహకులకు భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా అన్నసంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు,గాలి బాలాజీ ,లక్ష్మయ్య, శివా చౌదరి, గోవిందు , రమణ తదితరులు పాల్గొన్నారు..

# బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం లోని మూసాపేట్ ఇందిరా గాంధీ విగ్రహం దగ్గర బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జండా ఎగరవేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని అన్ని విభాగాల కాంగ్రెస్ నాయకులు ఎల్లేష్ యాదవ్, ప్రకాష్ ముదిరాజ్, సప్పిడి భాస్కర్, వెంకటేష్ యాదవ్, తూము కొండల్, మల్లేష్ యాదవ్, నర్సింహా చారీ, తూము సచిన్, యాదగిరి, బాణాల వెంకటేష్, గణేష్ యాదవ్, యాకయ్య, నరేష్, కర్రేమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తూము వేణు, మాట్లాడుతు తెలంగాణ అమరవీరుల త్యాగఫలం, తెలంగాణ ప్రజల పోరాటాని గుర్తించి తెలంగాణ రాష్ట్ర%శీ% ఇచ్చి తెలంగాణ ప్రజల కల సాకారం చేసిన సోనియా గాంధీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తు అలాగే లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆదేశాలతో మన ముఖ్య మంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ సర్కార్ తరపున రాష్ట్రంలో బిసి లకు 42% రిజర్వేషన్లు, ఎస్సీ,ఎస్టీ, వర్గీకరణ కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళు ప్రారంభోత్సవం, రాజీవ్ యువ వికాసం, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం, మిగిలి ఉన్న రైతులకు రైతు భరోసా నిధులు, పలు సంక్షేమ పథకాలు, అమల్లోకి తీసు కొస్తున్నారు అని తెలియజేసారు.

# అనుమతి పత్రాలు లేకుండా తరలిస్తున్న దూడలు స్వాధీనం.. గోశాలకు తరలింపు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

అనుమతి పత్రాలు లేకుండా తరలిస్తున్న రెండు దూడలను హిందూ వాహిని కార్యకర్తల సమాచారం మేరకు ఎడపల్లి పోలీసులు పట్టుకున్నారు.ఈ సంఘటన ఎడపల్లి మండలంలోని బాపునగర్ వద్ద చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, సోమవారం సాయంత్రం బాపునగర్ సమీపంలో అనుమతి పత్రాలు లేకుండా రెండు దూడలను తరలిస్తున్నట్లు హిందూ వాహిని కార్యకర్తలకు అనుమానంరావడంతో ఎడపల్లి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని,దూడలను తరలిస్తున్న వాహనాన్ని స్వాధీనం చేసుకొన్నారు.ఈ దూడలను ఎటువంటి సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్నారని గుర్తించిన పోలీసులు,వాటిని స్వాధీనం చేసుకున్నారు. తదనంతరం, పట్టుబడిన ఈ రెండు దూడలను బోధన్‌లోని గోశాలకు సురక్షితంగా తరలించినట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.అయితే ఈ దూడలు ఏఆర్పి క్యాంపుకు చెందిన మక్కల గోపి అనే వ్యక్తి నిజామాబాద్ లోని తన అన్న మక్కల హనుమంత్ వద్దకు తన రెండు దూడలను తరలిస్తున్నట్లు తెలిసింది.

# తెలంగాణ ఆవిర్భవంలో పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తన నివాసం వద్ద , ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర, బాన్సువాడ నియోజకవర్గం ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు , సబ్ కలెక్టర్ కిరణ్మయి , బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి తోపాటు, స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు ,కార్యకర్తలు, అధికారులు, అనాధికారులు,తెలంగాణవాదులు, తదితరులు ,పాల్గొన్నారు.

# నాగారంలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించిన పోచారం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండలం నాగారం గ్రామంలో 5. లక్షల వ్యయంతో నిర్మించిన శ్రీ కృష్ణ యాదవ సంఘం ఫంక్షన్ హాల్ ను సోమవారం తమ చేతులు మీదుగా ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ,రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు.బాన్సువాడ మండలం చిన్న రాంపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ బీరప్ప, అక్కమహంకాళి మందిరంలో కల్యాణోత్సవం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన పోచారం .ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు ,పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలలో హెచ్. ఇ. సి గ్రూప్ మంజూరు

**కళాశాల ప్రిన్సిపాల్ గడ్డం గంగారాం**

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతనంగా హెచ్.ఇ.సి తెలుగు మీడియం గ్రూప్ మంజూరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ గడ్డం గంగారం తెలిపారు .గతంలో ఎంపీసీ ,బైపిసి ,సిఇసి తెలుగు మీడియం మరియు ఇంగ్లీష్ మీడియం లు ఉండగా కొత్తగా HEC గ్రూపు కూడా మంజూరు చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఇకనుంచి కళాశాలలో హెచ్ఈసి గ్రూపులో అడ్మిషన్ పొందగోరే విద్యార్థులు డైరెక్ట్ గా కళాశాల వచ్చి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ప్రిన్సిపల్ వివరించారు. నూతనంగా హెచ్ఈసి గ్రూప్ మంజూరు చేసినందుకు తెలంగాణ ఇంటర్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య కు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి షేక్ సలంలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# అమరవీరుల ఆశయాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి

**అమరుల త్యాగ ఫలితం వల్లే స్వరాష్ట్ర కాంక్ష నెరవేరింది**

**- ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు పెన్షన్లు, ఇంటి స్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలి : మండల అధ్యక్ష కార్యదర్శులు లింగయ్య, జాఫర్**

టైమ్స్ ఆఫ్ వార్త చంద్రుగొండ

అమరవీరుల త్యాగ ఫలితం వల్లే తెలంగాణ స్వరాష్ట్రం కాంక్ష నెరవేరిందని. తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం (జెఎసి) అధ్యక్ష కార్యదర్శులు గాదె లింగయ్య, ఎస్కే జాఫర్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని చంద్రుగొండ మండల కేంద్రంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం (జేఏసీ) 2009-2014 ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రాంత ప్రజలకు జరుగుతున్న అన్యాయం, వివక్షని, తట్టుకోలేక తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటు కోసం ఎంతోమంది, మేధావులు, కళాకారులు, విద్యార్థులు, ఉద్యమ బాట పట్టి తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడం కోసం తమ ప్రాణాలను సైతం త్రుణపాయంగా త్యాగం చేయడం జరిగిందన్నారు. అలాంటి వారి త్యాగ ఫలితమే నేడు స్వరాష్ట్ర కాంక్ష అన్నారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ స్వరాష్ట్రం కోసం పోరాడిన



వారందరికీ గుర్తింపు కార్డులతో పాటు, పెన్షన్లు, ఇంటి స్థలాలు, ఇంటి నిర్మాణానికి నిధులు, హెల్త్ కార్డులు, ఉద్యమకారుల కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు గార్లపాటి రామనాథం, రామిశెట్టి సైదయ్య, శ్రీరాం రమేష్, బడికల శ్రావణ్ కుమార్, నరుకుల్ల వాసు, చిన్న పిచ్చయ్య, ఆకుల శ్రీను, జాకీర్, గఫార్, యాకయ్య, నాభీద్, అబ్బాస్ అలీ, ముస్తఫా, జిలాని, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (03-06-2025)MADKMA_nelgiri main pages (13-02).qxd 6/3/2025 4:08 AM Page 6



# అర్హులైన ప్రతి పేద వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు



## రైతు సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం పని చేస్తుంది
## రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ప్రభుత్వంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రతి ఒక్కరి సంక్షేమం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కట్టుబడి పని చేస్తుందన్నారు, ఆయన మరిపెడ మండల కేంద్రంలో జూన్ రెండవ తేదీ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ్ చందర్ నాయక్ అధ్యక్షతన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రోసిడింగ్ కాపీలు పంపిణీ, పదవ తరగతిలో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థుల సన్మాన కార్యక్రమం, నాణ్యమైన విత్తనాల పంపిణీ కార్యక్రమం జరిగింది, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా పేదల సంక్షేమం కోసం ఇందిరమ్మ రాజ్యం కట్టుబడి ఉందని ఆ దిశగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. పేదవాడి సొంత ఇంటి కల సహకారం చేయడానికి ప్రభుత్వం 5 లక్షల మంజూరు చేసి అర్హులైన ప్రతి ఒక్క పేదవాడికి పక్కా గృహాలను నిర్మించడం జరుగుతుంది అని అన్నారు. గత ప్రభుత్వంలో అనేక భూ సమస్యలు ఉండేవి అని ఆ సమస్యలను పరిష్కరించడం కోసం అనేక ఇబ్బందులు పడేవారని ప్రస్తుతం మన ప్రభుత్వం నూతన రెవెన్యూ ఆర్ఓఆర్ చట్టం ప్రవేశ పెట్టడం జరిగింది అని దాని ద్వారా ప్రతి ఒక్కరికి న్యాయమైన వేగమైన భూ సేవలు అందించాలని మంచి ఉద్దేశంతో ఈ పథకం ప్రవేశపెట్టి రాష్ట్రవ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టుగా కొన్ని మండలాలను స్వీకరించడం జరిగింది అని రేపటి నుండి జూన్ 20 వరకు పూర్తిస్థాయిలో గ్రామ రెవెన్యూ సభలు నిర్వహించి ప్రజల యొక్క భూ సమస్యల వివరాలను సేకరించి పరిష్కరించడం కోసం కృషి చేస్తుందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్థిక చేయూతను అందించడం జరుగుతుందిన్నారు. యువతకు ఉపాధి కల్పన కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టి నిరుద్యోగ యువత సన్మార్గంలో నడవడానికి డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణను ప్రారంభించడం జరిగిందని, ఉద్యోగార్థులను 20వేల సంస్థలను 10 లక్షల వృత్తి నైపుణ్య కోర్సులను నమోదు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందిరా సౌర గిరిజన వికాసం, సన్న బియ్యం, రైతు బీమా, రైతు పంట రుణమాఫీ, రైతు భరోసా, మహాలక్ష్మి, చెంచుల కు ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డు మంజూరు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణం, తదితర పథకాలను ప్రవేశపెట్టి దశలవారీగా అమలు చేయడం జరుగుతుంది అన్నారు, అనంతరం పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను సన్మానించారు, ఇందిరమ్మ మోడల్ ఇల్లును సందర్శించారు, మరిపెడ మున్సిపల్, రూరల్ పరిధిలోని అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రోసిడింగ్ కాపీలను పంపిణీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మహబూబాబాద్ జిల్లా పదవ తరగతి పరీక్షల్లో మొదటి స్థానంలో వచ్చినందుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. స్వచ్ఛత పారిశుద్ధ్యం పై సభకు వచ్చిన వారితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ్ చందర్ నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, సభను ఉద్దేశించి ప్రభుత్వం తీసుకుంటున్న పథకాల అమలు తదితర అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. వీరబ్రహ్మాచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, సంబంధిత గృహ నిర్మాణం, వ్యవసాయ, రెవెన్యూ విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# టిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం బాన్సువాడ డివిజన్ పరిధిలోని జుక్కల్ మండలం పెద్ద ఏడిగి గ్రామం లో హనుమాన్ మందిర్ నందు టి ఎమ్ ఆర్ ఫౌండేషన్, ఆధ్వర్యంలో, జై జవాన్ ...జై కిసాన్... అనే కార్యక్రమాన్ని నిర్వహిం చారు . భారతదేశ ఆర్మీ, యందు పనిచేసిన. చంద్రకాంత్ నాయక్ ని ఘనంగా సన్మానిం చారు. అదే విధంగా ఆరుగాలం కష్టపడి, అన్నదాతగా మానవాళి ఆకలిని తీర్చే,, రైతన్న చౌడారపు సూర్యకాంత్ ని సైతం ఘనంగా సన్మానించినైనది. ఈ సందర్భంగా తాటి వీరేశం ఏఎంసి చైర్మన్ మాట్లాడుతూ మాతృభూమిని, అహర్నిశలు ,కంటికి రెప్పలా కాపాడే వీర సైనికులు నిజమైన హీరోలు.. సమాజానికి మనందరికీ నిస్వార్థంగా కష్టపడుతూ ఆహారాన్ని అందించే రైతన్నలు కనిపించే దేవుళ్ళు ,....వీరిని సేవించుకునే భాగ్యం కలిగినందులకు మనందరం గర్వపడాలి , నిస్వార్థంగా పనిచేసే ,వీరి సేవలకు తగిన రీతిలో గుర్తింపునివ్వాలి. ఇది ఒక యజ్ఞం. నిరంతర ప్రక్రియ, సామాజిక బాధ్యతగా దీనిని కొనసాగిద్దాం. అందరి సహకారంతో సమాజానికి సేవ చేద్దాం ..సదా దేశ సేవలో. పాల్గొందాం.. అని అన్నారు. ఈనాటి కార్యక్రమంలో రామచందర్, రాజేశ్వర్ అపాసివార్ రవీందర్, జే. ఆనంద్ కుమార్, డి. గంగారం, బసప్ప ,నాయక్ చంద్రకాంత్ ,డోన్ లే ఉమాకాంత్ ,బాలాజీ , సతీష్ పాల్గొని ప్రసంగించినారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా జూకల్ వాస్తవ్యులు బల్లి వార్ రాజేందర్ ,వీరేశం .ఫౌండర్ చైర్మన్ .టిఎమ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బి ఆర్ ఎస్ పార్టీ అద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు గానంగ నిర్వహించడం జరిగింది. బాన్సువాడలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు . బాన్సువాడ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ , అనంతరాము అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ అమరవీరుల స్తూపానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోడ చందర్, మోచి గణేష్, రమేష్ యాదవ్, సాయిబాబా, చాకలి మహేష్, చాకలిసాయిలు, శివసూరి, శంకర్, సంజయ్, సమీర్, బోర్లం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గోనడం జరిగింది.

# గౌతమ బుద్ధుని సన్నిధిలో దళిత సంఘం నాయకుని జన్మదిన వేడుకలు


టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ గ్రామీణ మండలం ఇబ్రహీంపేట్ గ్రామ మాల మహానాడు గ్రామ కమిటీ సలహాదారులు బేగరి గంగాధర్ జన్మదినం సందర్భంగా బాన్సువాడ పట్టణంలోని పి ఎస్ ఆర్ పార్కులోని గౌతమ బుద్ధుని సన్నిధిలో జన్మదిన వేడుకలు నిర్వహించిన ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య. బుద్ధిని వద్ద సన్మానం చేసి కేక్ కట్ చేసి మాల మహానాడు సలహాదారు గంగాధరకు జన్మదిన శుభాకాంక్షలుతెలియజేసిన,అంబేద్కర్ సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం డివిజన్ ఉపాధ్యక్షులు మన్నె చిన్న సాయిలు, దేశాయిపేట్ గ్రామ అంబేద్కర్ సంఘ అధ్యక్షులు న్యాల కంటి గంగాధర్, ఇబ్రహీంపేట్ మాల మహానాడు గ్రామ ఉపాధ్యక్షులు చెట్లూరు పెద్ద సాయిలు, బోర్లం గ్రామం మాల మహానాడు కోశాధికారి పోతురాజు సాయిలు, అంబేద్కర్ సంఘ సభ్యులు ఎన్. నవీన్,కృష్ణ,పాల్గొన్నారు

# శుభకార్యంలో పాల్గొన్న ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం డివిజన్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలం మిర్జాపూర్ గ్రామ అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు నాగారం పోశెట్టి తమ్ముడు భాస్కర్ లహరిల వివాహ వేడుకలు నెమ్లి షిరిడి సాయిబాబా మందిరం ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకల్లో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య, బాన్సువాడ డివిజన్ ఉపాధ్యక్షులు మన్నె చిన్న సాయిలు, పాల్గొని దంపతులకు అంబేద్కర్ఫోటోనుఇచ్చిశుభాకాంక్షలుతెలియజేశారు. ఈకార్యక్రమంలో నసురుల్లాబాద్ అంబేద్కర్ సంఘంమాజీ అధ్యక్షులు మామిడి భూమయ్య, నసురుల్లాబాద్ మండల దళిత సంఘం నాయకులు టేకుర్ల సాయిలు, శ్రావణ్ ,ఇబ్రహీంపేట్ గ్రామమాలమహానాడు సలహాదారు బేగరీ గంగాధర్, బోర్లం మాల మహానాడు కోశాధికారి పోతురాజు సాయిలు, తదితరులు, పాల్గొన్నారు.

# అమరవీరుల స్థూపానికి నివాళులు

## అర్పించిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఫోరం ప్రతినిధులు...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవన్నీ పురస్కరించుకొని కోయగుట్ట వద్ద గల ఆత్మబాలీదానిన్ని చేసుకోన్న అమరవీరుల స్తూపనికి పువ్వులతో నివాళ్లు అర్పించి జాతీయ జెండా ఎగురావేసి మలిదశ ఉద్యమకారులు నివాళ్ళు అర్పించడం జరిగింది. ఉద్యమ కారుల ఆశయం నెరవేరాలని ముఖ్యమంత్రి ని వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఉడుత గంగాధర్ గుప్తా, మండల ప్రధాన కార్యదర్శి గంజివర్ చందు, దండు విజయ్, భాస్కర్ గౌడ్, పవన్, దత్తు, కృష్ణ, బీంనాయక్ , సాయికుమార్, మారుతీ, మహేష్, గంగారాం, కాల్వ శామ్, యోగి చారి, తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ మున్సిపల్ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయం అవరణ లో సోమవారం జరిగిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ శ్రీ హరి రాజు , మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ , శాది ఖానా చైర్మన్ వహాబ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ ఇలియాస్, గౌస్, తదితరులు, పాల్గొన్నారు.

# బాన్సువాడ ఏఎంసీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన చైర్మన్ మంత్రి అంజవ్వ- గణేష్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఏఎంసీ చైర్మన్ మంత్రి అంజవ్వ గణేష్ చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఎందరో యువకుల ప్రాణత్యాగాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు ముందుకు సాగుతామన్నారు. ఈ సందర్భంగా రైతులకు నాయకులకు కార్యకర్తలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మంత్రి గణేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత బాలకృష్ణ ,మాసాని శ్రీనివాస్ రెడ్డి ,జరుపుల అంబర్ సింగ్, వెంకట్ రెడ్డి ,కొత్తకుండా భాస్కర్, మాజీ కౌన్సిలర్ బాడీ శ్రీను, అక్బర్, సిబ్బంది శేషు ,కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు, తదితరులు ,పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు

బాన్సువాడ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి క్యాంపు కార్యాలయం వద్ద బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంత్రి గణేష్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఇచ్చారన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను అన్ని రంగాల్లో అందరి సహకారంతో అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గాంధారి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎస్.ఐ. ఆంజనేయులు మాట్లాడుతూ..రాష్ట్ర ఆవిర్భావ ప్రాముఖ్యతను, తెలంగాణ సాధన కోసం జరిగిన అద్భుత త్యాగాలను స్మరించుకుంటూ ప్రసంగించారు. అనంతరం, దేశభక్తిని చాటుతూ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాటు పలువురు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన మహనీయుల ఆశయాలను గుర్తుచేసుకుంటూ, వారి త్యాగాలకు నివాళులర్పించారు. ఈ వేడుకలు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, ఆశయాలకు ప్రతీకగా ఆయన పేర్కొన్నారు



# మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



గాంధారి మండలంలోని సీతాయి పల్లి గ్రామానికి చెందిన మొగుల్ల అనిల్ కుమార్ (24) అనే యువకుడు గత కొంతకాలంగా మద్యానికి బానిసై ఏమీ పని పాట చేయకుండా ఊరికే తిరుగుతుండగా, నిన్న రాత్రి 7 గంటల సమయంలో తన తండ్రి అయిన మొగుల్ల సాయిలు తాగుడు మానేసి ఏదైనా పని చేయించుకోవచ్చు కదా అని మందలించినందుకు తాగిన మైకంలో తీవ్ర మనస్థాపాన్ని గురి అయి గుర్తు తెలియని పురుగుల మందు తాగగా వెంటనే బాన్స్వాడ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించి అక్కడి నుంచి నిజామాబాదుకు తరలిస్తుండగా సోమవారం ఉదయం 6 గంటలకు మరణించాడు. అతడికి ఇంకా వివాహం కాలేదు. తండ్రి మొగుళ్ళ సాయిలు ఫిర్యాదు మేరకు ఎస్. ఐ ఆంజనేయులు కేసు నమోదు చేశారు.

# బోర్లంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల విద్యాశాఖాధికారి నాగేశ్వర్ రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపి, ఉపాధ్యాయులు అయ్యల సంతోష్, చైతన్య, సత్యనారాయణ, పంచాయితీ సెక్రటరీ సాయి కుమార్, తదితరులు, పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 03-05-2025


# గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం లాభసాటి వ్యవసాయానికి సోపానం

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, పౌర సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం లాభసాటి వ్యవసాయానికి సోపానం అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, పౌర సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల, బెల్లంపల్లి నియోజకవర్గాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్, నోడల్ అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ, తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో పంటల సాగులో నాణ్యమైన విత్తనం పాత్రను గుర్తించి, జయశంకర్ వ్యవసాయ వర్సిటీ సహకారంతో ఈ సంవత్సరం నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం నినాదంతో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఇందులో భాగంగా గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తన పంపిణీ కార్యక్రమాన్ని ఎంపిక చేసిన రైతులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆలోచన ప్రకారం ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో వ్యవసాయ పరిశోధన స్థానాల ద్వారా ఉత్పత్తి చేయబడిన నాణ్యమైన విత్తనాన్ని ఎంపిక చేయబడిన ముగ్గురు నుండి ఐదుగురు అభ్యుదయ రైతులకు అందజేయబడుతుందని, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ నాణ్యమైన



విత్తనాన్ని రైతులు సాగు చేసి తదుపరి పంట ద్వారా ఉత్పత్తి అయిన విత్తనాన్ని తోటి రైతు సోదరులకి తక్కువ ధరకే అందజేయాలని, ఎంపిక చేయబడిన రైతులకు విత్తన ఉత్పత్తిపై ఎప్పటికప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారుల ద్వారా సలహాలు, సూచనలు ఇవ్వడం ద్వారా రానున్న 2, 3 సంవత్సరాలలో ప్రతి గ్రామాన విత్తన స్వయం సమృద్ధి సాధించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని, తద్వారా తెలంగాణ రాష్ట్రం విత్తన భద్రతలో దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలన్నదే ముఖ్య ఆశయమని తెలిపారు. రైతు సోదరులు ఈ కార్యక్రమం ఉద్దేశ్యాన్ని గుర్తించి సహకరించాలని, విత్తనం వేసినప్పటి నుండి కోత వరకు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని, రైతు స్థాయిలో విత్తనోత్పత్తి చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ వర్సిటీలో రూపుదిద్దుకున్న నాణ్యమైన విత్తనాన్ని గ్రామ గ్రామానికి తీసుకువెళ్తున్న వర్సిటీ శాస్త్రవేత్తల ప్రయత్నం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అనిత, బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త నాగరాజు, మండల వ్యవసాయ అధికారులు మహేందర్, కృష్ణ, రజిత, ఎంపిక చేయబడిన రైతులు పాల్గొన్నారు.

# టి యు సి ఐ నూతన జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

## జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా ఎం. నరేందర్, ఎం. సుధాకర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




టి యు సి ఐ నూతన జిల్లా కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. నూతన కమిటీలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా ఎం. నరేందర్, ఎం. సుధాకర్ లను ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయుసీఐ) జిల్లా ప్రథమ మహాసభ జయప్రదంగా ముగిసింది. ఈ సందర్భంగా టీయుసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ టీయుసీఐ జిల్లా మహాసభలో గత పోరాటాలను సమీక్షించుకుని భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందించుకు న్నామన్నారు. మహాసభలో చేసిన పలు తీర్మానాలను ప్రకటించారు. ఇందులో ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించాలని, పని గంటల పెంపుదల నిర్ణయాన్ని విరమించుకోవాలని, కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు.

### టియుసిఐ జిల్లా నూతన కార్యవర్గం:

అధ్యక్షుడిగా ఎం. నరేందర్, ప్రధాన కార్యదర్శిగా ఎం. సుధాకర్ ఉపాధ్యక్షులుగా ఎం. వెంకన్న, డి. రాజేశ్వర్ సహాయ కార్యదర్శులుగా బి. మల్లేష్, డి. కిషన్ కోశాధికారిగా పి. సాయన్న కార్యవర్గ సభ్యులుగా మురళి, లక్ష్మణ్, రాజేశ్వర్, కిరణ్, లక్ష్మి, రెహనా, ఫాతిమా, లింగం, రవి, గంగాధర్, మక్కన్న, 7 కో ఆప్షన్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంతో పియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం ప్రమాణ స్వీకారం చేయించారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు, సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక అధ్యక్షుడు, సింగరేణి విశ్రాంతి ఉద్యోగ సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని లక్ష్మీ నగర్ కాలనీలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక, తెలంగాణ విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం నాయకులు, ఉద్యమకారుల ఐక్యవేదిక నాయకులు గూడ రాజిరెడ్డి, గోపతి లక్ష్మణ్, చిప్ప రామస్వామి, రాళ్లబండి రాజన్న, ఆడిచర్ల రాజేశం, కే రాజు గౌడ్, పాత



విగ్నేష్, రత్న శేఖర్, కోట భూమన్న, చొప్పదండి బాబు లు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో జాతీయ పతాకం ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

భారతీయ జనతా పార్టీ నసురుల్లబాద్ మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురావేయడం జరిగింది .ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు చందూరి హన్మాండ్లు తెలంగాణ ఏర్పాటు లో బీజేపీ పార్టీ చేసిన కృషి తెలంగాణ ప్రజలు రుణపడి ఉంటారు. పార్లమెంటులో ప్రతిపక్షనేత సుష్మస్వరాజ్ చేసిన కృషి తెలంగాణ సమాజం ఎప్పటికి మర్చిపోదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 పూర్తి అయినపటికి తెలంగాణ ఉద్యమం ఆశయాలు ఇపటివరకు నెరవేరడం లేదు. తెలంగాణ లో తెరాస, కాంగ్రెస్ పార్టీ తెలంగాణప్రజల%ఎ%ఆశయాలు అనుగుణంగా పనిచేయడం లేదు. కేవలం బీజేపీ పార్టీ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం అవుతుంది. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు చందూరి హన్మాండ్లు,ఓబీసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సతీష్, గంగాధర్ గుప్తా, లక్ష్మన్, పెర్కా రాములు, శేఖర్,సాయి కుమార్, సంతోష్, సాయిలు, తదితరులు, పాల్గొన్నారు.

# బిచ్కుంద బిజెపి ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో బిచ్కుంద మండల కేంద్రంలో 10 గంటలకు జాతీయ జండా ఆవిష్కరణ చేసిన బిచ్కుంద మండల బిజెపి పార్టీ అధ్యక్షులు షెట్పల్లి విష్ణు, మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల ప్రాణ త్యాగఫలము, సకలజనుల సమ్మె తెలంగాణ ప్రజానీకమంతా కలిసి తెచ్చుకున్న ఈ తెలంగాణ ఆవిర్భ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించాడం జరిగింది. ఈ కార్యక్రమంలో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే కుమారి అరుణ తార ,బిచ్కుంద మాజీ మండల అధ్యక్షులు మల్లికార్జున్ దేశాయ్, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లు దేశయి, గణపతి, పస్కే ప్రకాష్ , ధర్మానాయక్, ముత్యం పిరాజి, దన్నురు విట్టల్, మేకల రమేష్, బుడాల గంగారాజ్, సంగమేశ్వర్, దత్తు రెడ్డి, పోశెట్టి, శ్రీకాంత్, రవి, వెంకట రెడ్డి, తదితరులు, పాల్గొన్నారు.

# సదాశివనగర్ తహసిల్దార్‌గా ఆకుల సత్యనారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



సదాశివనగర్ తహసిల్దార్ గా ఆకుల సత్యనారాయణ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన గంగాసాగర్ బీబీపేట్ కు బదిలీ కాగా, అక్కడ విధులు నిర్వహించిన సత్యనారాయణ సదాశివనగర్ కు బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా నూతన తహసిల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ.. మండల ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానాన్నరు.

# టీఎన్జీవో ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని టీఎన్జీవో ఆధ్వర్యంలో 11వ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని టీఎన్జీవో భవన్లో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించడంలో తొలి మలిదశ ఉద్యమంలో అమరులైన అనేకమంది విద్యార్థులు, ఉద్యమకారుల ఆత్మకు శాంతి చేకూర్చాలన్నారు. అమర వీరుల త్యాగాల పైన వచ్చిన తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని, ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్క ఉద్యోగి పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కేజియారాణి, రామ్ కుమార్, తిరుపతి, సంయుక్త కార్యదర్శి సునీత, ప్రభు, రవికిరణ్, వెంకటకృష్ణ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రావణ్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మోసిన్ లు పాల్గొన్నారు..

# ఘనంగా అవతరణ దినోత్సవం వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



బిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు బాలగోని రాజా గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు ఇటిక్యాలబాగారెడ్డి, సూరం కిష్టయ్య, సల్మెడబాబు, మట్టె మైపాల్ రెడ్డి, లంబాడి సక్రిర్యా, నట్ట లింగం, వెంకటస్వామి, రైతులుసీఈవో మోహన్ గౌడ్ తదితరులుపాల్గొన్నారు.

# బిక్కనూర్ తహశీల్దారుగా సునీత



టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

బిక్కనూర్ తాసిల్దార్ గా సునీత బాధ్యతలు తీసుకున్నారు. ఇంతకుముందు ఇక్కడ పనిచేసిన శివప్రసాద్ కామారెడ్డి ఆర్డీవో కార్యానికి బదిలీఅయ్యారు. ఆయన స్థానంలో ఆర్డీవో కార్యాలయంలో డి ఏవోగా పనిచేసిన సునీత బిక్కనూర్ కు బదిలీపై వచ్చారు.

# బంజారా సమావేశాన్ని విజయవంతం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలం మర్కల్ స్టేజి వద్ద గల అశోక కళ్యాణమండపంలో మంగళవారం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు బాధ్యనాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసే బంజారా సమావేశాన్ని విజయవంతం చేయాలని బంజారా జిల్లా నాయకులు సురేందర్ రాథోడ్ పిలుపునిచ్చారు. మధ్యాహ్నం రెండు గంటలకు ఏర్పాటు చేసే ఈ సమావేశానికి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరుగుతుందని తెలిపారు.కావున జిల్లాలోని అన్ని తండాల బంజారా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.



# ఘనంగా అవతరణ దినోత్సవం వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

బిక్కనూరు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయలలో జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యాలయలలో జెండాను ఆవిష్కరించి వ0దనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాధికారులు తదితరులుపాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు



టైమ్స్ అఫ్ వార్త-బిక్కనూర్

మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామ పంచాయతీ కార్యాలయంలో అవతరణ దినోత్సవ వేడుకలను గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మినిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత చేతుల మీద అవార్డు అందుకున్న విజయ్ కుమార్




టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ యువకెరటంలో భాగంగా "సంక్షేమంలో నా తెలంగాణ" శీర్షికకు యువ కెరటం అవార్డును సదాశివనగర్ మండలం వజ్జెపల్లి తండాకు చెందిన మాలోత్ విజయ్ కుమార్ ను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రధానం చేశారు.ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ...బంజారా భాషలో స్వరాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం సాధించిన సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రజలకు వివరించినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర యువజన అధ్యక్షులు సంపత్ గౌడ్ ఉన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
03-05-2025


# ఎన్నో పోరాట ఘట్టాలు, సంఘర్షణలతో సాధించుకున్న రాష్ట్రం తెలంగాణ

## ప్రభుత్వ సలహాదారుడు హర్కర వేణుగోపాల్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ఎన్నో పోరాట ఘట్టాలు,సంఘర్షణలతో సాధించుకున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ప్రభుత్వ సలహాదారుడు హర్కర వేణుగోపాలరావు తెలిపారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, ఏసిపి ఆర్ ప్రకాష్ లతో కలిసి జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రాణత్యాగాలు చేసిన పోరాట వీరులకు నివాళులు అర్పించి, అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొని, గౌరవ వందనం స్వీకరించారు. ఈసందర్భంగా మహాత్మాగాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాల వేసి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పాఠశాలల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వ సలహాదారుడు(ప్రోటోకాల్, పౌర సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు మాట్లాడుతూ, ఎందరో మహానుభావులు, సాయుధ పోరాట వీరులు, మేధావులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యార్థులు, కార్మిక సంఘాలతో కలిసి వచ్చిన రాష్ట్ర తెలంగాణ అని తెలిపారు. ప్రజలు ముక్త కంఠంతో స్వరాష్ట్ర కాంక్షను వినిపించి, సాధించుకున్న తెలంగాణ దేశంలో 29వ రాష్ట్రంగా ఆవిర్భవించిందన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం నిర్మాణాత్మక ప్రణాళికలతో అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. రాష్ట్రంలోని అర్హత గల ప్రతి లబ్దిదారుడికి ప్రభుత్వ ఫలాలు అందించేందుకు, సంక్షేమాభివృద్ధి పథకాలు పకడ్బంధీగా అమలు చేసేందుకు అధికార యంత్రాంగం పారదర్శకంగా పని చేస్తోందని, అన్ని సామాజిక వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా, అన్ని ప్రాంతాలు, అన్ని రంగాలకు సమప్రాధాన్యత ఇస్తూ, సమ్మిళిత సమగ్రాభివృద్ధి సాధన దిశగా కృషి చేయడం జరుగుతుందన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖల అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నిజామాబాద్‌లో డ్రోన్ మొబైల్ పర్యవేక్షణ ప్రారంభం

## టీ.జీ.ఎం.డి.సి చైర్మన్ ఈరవత్రి అనిల్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



ప్రజల భద్రతను పెంచడం, పోలీసింగ్ పద్ధతులను ఆధునీకరించడంలో భాగంగా నిజామాబాద్ పోలీసులు తమ స్మార్ట్ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా డ్రోన్ మొబైల్ పెట్రోలింగ్ ను ప్రారంభించారు. ఈ ఆధునిక సాంకేతికత పర్యవేక్షణను మెరుగుపరచడం, నేరాలను అడ్డుకోవడం, త్వరితగతిన స్పందించి వాటిని నిర్ధారించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమం కింద, హై-డెఫినిషన్ కెమెరాలు, నైట్-విజన్ సామర్థ్యం గల డ్రోన్లను సున్నిత ప్రాంతాలు, రద్దీగా ఉండే ప్రాంతాలు పర్యవేక్షణ కోసం వినియోగించనున్నారు. డ్రోన్ ల నుంచి వచ్చే ప్రత్యక్ష వీడియో ఫుటేజీ మొబైల్ పెట్రోలింగ్ యూనిట్లతో అనుసంధానించబడుతుంది. తద్వారా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించిన వెంటనే తక్షణ చర్యలు తీసుకోవచ్చు.

### డ్రోన్ పెట్రోలింగ్ సిస్టమ్ ద్వారా పొందే ప్రధాన ప్రయోజనాలు:

పండగలు, ర్యాలీల సమయంలో జనం గుంపులపై పర్యవేక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, నిర్వహణ, నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో పర్యవేక్షణ,మిసింగ్ అయిన వ్యక్తులు, అనుమాని తుల గుర్తింపు, విపత్తులు, అత్యవసర పరిస్థితుల్లో సహాయం. ఈ సాంకేతికత ఆధారిత చర్య, ప్రతి పౌరుడికి భద్రత కల్పించే లక్ష్యంతో నిజామాబాద్ పోలీసుల సమర్థవంతమైన పోలీసింగ్, కమ్యూనిటీ వెల్ఫేర్ (సంక్షేమం) కోసం నూతన ఆవిష్కరణలను వినియోగించడంలో శాఖ నిబద్ధంగా ఉంది. ఈ డ్రోన్ కార్యక్రమాన్ని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో టీ.జీ.ఎం.డి.సి చైర్మన్ ఈరవత్రి అనిల్, నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆధ్వర్యంలో ప్రారంభించారు.

# ఎస్సై చాందయ్య, సత్యంలకు అత్యుత్తమ సేవలకు ప్రశంస పత్రాలు

## చైర్మన్ ఈరవత్రి అనిల్, కలెక్టర్, సి పి చేతుల మీదుగా అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నిజామాబాద్ పోలీస్ శాఖలో పనిచేస్తూ అత్యుత్తమ సేవ అందించిన పోలీసు సిబ్బందికి టీ.జీ.ఎం.డి.సి చైర్మన్ వీరవత్రి అనిల్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు. ఇందులో భాగంగా నిజామాబాద్ సిసిఆర్బి ఎస్సై జి. చాందయ్య, డిచ్పల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎస్. సత్యం వీరికి టీ.జీ.ఎం.డి.సి చైర్మన్, బాల్కొండ నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు ఈరావత్రి అనిల్, నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు.

# నేటి నుండి రెవెన్యూ సదస్సులు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్




నేటినుండి ఈ నెల 17 తేదివరకు మాక్లూర్ మండలంలో రెవన్యు సదస్సులు ఉంటాయని మాక్లూర్ ఎం ఆర్ ఓ శంకర్ తెలిపారు.రైతుల భూసమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త భూభారతి, ఆర్ఓఆర్,చట్టం అమలుకు జూన్ నేటి నుండి 17 వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.ఈ మేరకు మండలంలో ఈ నెల 3వ తేది నుండి 17 వ తేది వరకు మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించబడతాయని మాక్లూర్ తహసీల్దార్ తెలియజేశారు.3వ తేదీన చిన్నపూర్ రైతు వేదికలో , 4 తేది సింగంపల్లి గ్రామపంచాయతి లో , 5 వ తేది గంగరమంద పాఠశాల ఆవరణలో, 6 వ తేది గోటుముకుల జిల్లాపరిషత్ పాఠశాలలో , 9 వ తేది గుంజలి పాఠశాలో , 10 వ తేది మదన్ పల్లి పాఠశాల ఆవరణలో ,11 వ తేది అమ్రాద్ పాఠశాలలో 12 తారీకున మానిక్ బండార్ గ్రామ పంచాయతీలో , 13 తారీకున బోర్గం గ్రామపంచాయతీ కార్యాలయంలో , 16 తేది మామిడిపల్లి గ్రామపంచాతి కార్యాలయంలో 17 వ తేది మాక్లూర్ రైతు వేదికలో రెవన్యూ సదస్సులు ఉంటాయని, ఈసదస్సులను రైతులు సద్వినియోగం చేసుకొని, తమభూ సమస్యలను పరిష్కరించుకోవాలని మాక్లూర్ మండల తహసీల్దార్ తెలియజేశారు.

# జేఈఈ అడ్వాన్స్ 2025 ఫలితాల్లో కాకతీయ విద్యార్థుల ప్రతిభ

## తొలి ప్రయత్నం లోనే జాతీయ స్థాయి ర్యాంకులు

## ఇంటర్మీడియట్ తోనే ఈ ఫలితాలు.. డైరెక్టర్ తేజస్విని

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



SAI SARVAJITH
All India Rank-347

L. SHIVA
All India Rank-1299

M. SANKEERTH
All India Rank-6383

G. VEDAKSHAR
All India Rank-9524



తాజాగా వెలువడిన జేఈఈ అడ్వాన్స్ - 2025 ఫలితాల్లో కాకతీయ విద్యార్థులు జాతీయస్థాయి ర్యాంకులను సొంతం చేసుకున్నారు. ఇందులో భాగంగా కాకతీయ జూనియర్ కాలేజీలో చదివిన సాయి సర్వజిత్ 347, ఎల్. శివ 1299, ఎం. శ్రీకాంత్ 6383, జి. వేదాక్షర్ 9524 ర్యాంకు సాధించినట్లు కాకతీయ విద్యాసంస్థల చైర్ పర్సన్ చెరుకూరి విజయలక్ష్మి తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు జాతీయస్థాయి ర్యాంకులు సాధించిన సందర్భంగా ఐఐటి, నీట్, ఎంసెట్ అకాడమిక్ డైరెక్టర్ చెరుకూరి రామోజీరావు మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రకటించిన జేఈఈ అడ్వాన్స్ - 2025 ఫలితాల్లో జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన తమ విద్యార్థులు నిజామాబాద్ జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయిలో సైతం సత్తాను చాటారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా కాకతీయ విద్యాసంస్థల డైరెక్టర్ చెరుకూరి తేజస్విని మాట్లాడుతూ అత్యుత్తమ ఫలితాలు సాధించడం వెనుక కాకతీయ ఐఐటి, నీట్, ఎంసెట్ అకాడమీ లోని ప్రత్యేక పాఠ్య ప్రణాళిక దానికి తోడు అనుభవజ్ఞులైన అధ్యాపకుల బోధన, అంతకుమించి యాజమాన్య నిరంతర పర్యవేక్షణ, దాంతోపాటు వారాంతపు పరీక్షలే ముఖ్య కారణం అని చెప్పారు. అంతేకాకుండా వివిధ కేటగిరీలలో ఈ ఆల్ ఇండియా ర్యాంక్ లు ఇంటర్మీడియట్ తో పాటు నేరుగా తొలి ప్రయత్నం లోనే లాంగ్ టర్మ్ కోచింగ్ లేకుండా సాధించిన ఫలితాలు అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కాకతీయ విద్యాసంస్థల యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ సందీప్ కులకర్ణి, వైస్ ప్రిన్సిపల్ విదిత గౌడ్, శ్యామ్, జోష్ణ, అధ్యాపక బృందం కలిసి విద్యార్థుల ప్రతిభను అభినందించి వారిని ఘనంగా సత్కరించారు.

# పోలీస్ శాఖలో రాష్ట్ర అవతరణ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పోలీసు అధికారులు, సిబ్బంది వివిధ విభాగాలలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య జాతీయ జెండాను ఎగురవేశారు. డి.ఐ.జి జోన్ 2 క్యాంప్ కార్యాలయంలో అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్ ) జి. బస్వారెడ్డి జాతీయ జెండాను ఎగుర వేశారు. ఎ.ఆర్ హెడ్ క్వార్టర్స్ లో అదనపు డి.సి.పి (ఎ.ఆర్) కె. రామచంద్ర రావ్ జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీస్ కార్యాలయంలో సి.సి.ఆర్.బి ఎ.సి.పి ఎ. రవింధర్ రెడ్డి జాతీయజెండాను ఎగురవేశారు.



# అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించిన పోలీస్ కమిషనర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ లో గల అమరవీరుల స్థూపం వద్ద నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య పుష్పగుచ్ఛం ఉంచి అమరులకు నివాళులు అర్పించారు.

# తెలంగాణ భవన్‌లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## పాల్గొన్న నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు, శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదన చారి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఇతర బీఆర్ఎస్ సీనియర్ నాయకులతో కలిసి నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల జాతీయ జెండాతో పాటు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి అనంతరం అమరవీరులకు, ప్రోఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి నివాళులర్పించారు.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వినాయక్ నగర్ లో గల అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ రోజు సాధించుకున్న తెలంగాణ ఎంతోమంది త్యాగధనుల త్యాగాల ఫలితమే అని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం కొరకు ప్రాణాలర్పించిన మహనీయుల బాటలో సాగి బంగారు తెలంగాణ నిర్మాణంలో బీసీ సంక్షేమ సంఘం ఎప్పుడు ముందుంటుందని ఈ సందర్భంగా తెలియ జేసారు. కానిస్టేబుల్ కిష్టయ్య నుంచి కాసోజు శ్రీకాంత చారి వరకు బహుజన బిడ్డలు తెలంగాణ సాధనలో ముందుండడం ఒక గర్వకారణమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నరాల సుధాకర్, మాడవేడి వినోద్ కుమార్, శంకర్, శ్రీలత, విజయ్ బగ్గలి అజయ్, గంగాధర్, సాయి బసవ, సురేందర్, హనుమాండ్లు, సదానంద, శివ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సాహితీవేత్తలకు 'జాగృతి' సత్కారం

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్





హైదరాబాద్ తెలంగాణ సారస్వత పరిషత్ లో తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాల సందర్భంగా తెలంగాణ జాగృతి నిర్వహించిన తెలంగాణ యువ కెరటాలు యువకవి సమ్మేళనం కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న నిజామాబాద్ ప్రముఖులను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఘనంగా సత్కరించారు. ఇందులో భాగంగా వ్యాఖ్యాతగా వ్యవహరించిన హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్, కీలక ప్రసంగం చేసిన తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నాళేశ్వరం శంకరం, ఆత్మీయ అతిథిగా హాజరైన కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత రమేశ్ కార్తీక్ నాయక్, తెలంగాణ జాగృతి సాహిత్య విభాగం నిజామాబాద్ కన్వీనర్ తిరుమల శ్రీనివాస్ ఆర్య లు ఈ సత్కారం అందుకున్న వారిలో ఉన్నారు. తమ నిజామాబాద్ జిల్లా నుంచి సాహిత్య రంగంలో తమదైన శైలిలో దూసుకుపోతున్న వీరిని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రత్యేకంగా అభినందించారు. ఈ చారిత్రాత్మక మహోత్సవంలో సత్కారం అందుకోవడం పట్ల కవులు ఆనందం వ్యక్తం చేశారు.





**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
03-05-2025


## అభివృద్ధి బాటలో పయనిద్దాం

**పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక మార్పు అభివృద్ధి మలుపు అనే నినాదంతో అభివృద్ధి బాటలో పయనిద్దామని పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు పిలుపునిచ్చారు. 100 రోజుల ప్రణాళిక అవగాహన కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం పట్టణ మున్సిపల్ కార్యాలయం నుండి బస్టాండ్ మీదుగా రామన్ కాలనీ, అక్కడి నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రాజలింగు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నుండి ఒక్క మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో వందరోజుల కార్యాచరణ ప్రణాళిక నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో మొత్తం 50 అంశాలకు సంబంధించిన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, మొదటి రోజైనా ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగురవేసి, అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు, వనమహోత్సవాలు, ఇంకుడు గుంతల నిర్మాణం మొదలైన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వందరోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ సిబ్బంది ప్రతిరోజూ ఎంపిక చేసిన ఏరియాలో పర్యటించి, వార్డు ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పిస్తారన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణం, వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటుట వంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని వివరించారు.

ఇంటింటికి సర్వే నిర్వహించి, ఇంటి నెంబర్ లేని వారికి నెంబర్లు జారీ చేయడం, ఇండ్లలో నివసించే చిన్న చిన్న వ్యాపారులను గుర్తించి వారికి వ్యాపార లైసెన్స్ జారీ చేయడం, కాలనీలు, బస్తీలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం వంటివి ఈ ప్రణాళికలో భాగంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ ఎం సుమతి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ సందీప్, శానిటరీ ఇన్స్పెక్టర్ వి శ్యాంసుందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బంగారు శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ ఏ రాణి, హెల్త్ అసిస్టెంట్ ఎంఏ సమీర్, జూనియర్ అసిస్టెంట్లు రాజ్ కుమార్, ఈ వసంత్, పున్నం చందర్, విమల రాణి, 24 వార్డుల వార్డు అధికారులు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గోపికృష్ణ, సిస్టం మేనేజర్ శిరీష్, డాటా ప్రాసెసింగ్ అధికారి బి శ్యాంబాబు, సిస్టం అసిస్టెంట్ వి ప్రభాకర్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ వర్కర్ సిహెచ్ రాజశేఖర్, ఇంచార్జ్ టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఏ రఘురాం, మెప్మా సిబ్బంది, 24 వార్డుల రిసోర్స్ పర్సన్లు, ఓబీ లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, మున్సిపల్ కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన కేసీఆర్

**బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



తెలంగాణలోని నాలుగు కోట్ల ప్రజల కలను రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ సాకారం చేశారని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని పాత బస్టాండ్ ఏరియాలో గల తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముందుగా పూలమాలు వేసి, ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పట్టణంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2001లో నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల కోసం కేసీఆర్ రాష్ట్ర సాధన కలను కన్నాడని తెలిపారు. మహనీయుల స్ఫూర్తితో, సకల జనులను ఏకం చేసి, ఉద్యమాన్ని నడిపించి, అసాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్ర సాధనను ఢిల్లీ మెడలు వంచి మరి సాకారం చేశాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రేవెల్లి విజయ్, పట్టణ యువజన అధ్యక్షుడు సబ్బని అరుణ్, టీబీజీకేఎస్ నాయకులు అనుముల సత్యనారాయణ, దాసరి శ్రీనివాస్, దుగుట శ్రీనివాస్, కుమారస్వామి, వీరస్వామి, సురేందర్ రావు, కాంపల్లి రాజన్న, మద్దెల గోపి, ఆసాది మధు, గోగల సత్యనారాయణ, మచ్చ రాజేష్, గద్దల ధర్మేందర్, దాసరి సతీష్, పైడిమల్ల చంద్రశేఖర్, రంగం మహేష్, సంబోధి సురేష్, తాళ్లపల్లి మల్లయ్య, గుమ్మడి కృష్ణంరాజు, తంగపెల్లి వెంకటేష్, దాగం చరణ్, ప్రవీణ్ లు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన తొలి, మలిదశ పోరాటంలో ఎంతోమంది అమరులయ్యారని, అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ మున్సిపల్ కార్యాలయం నిర్వహించిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ముందుగా మున్సిపల్ కార్యాలయంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎందరో మహానుభావులు, విద్యార్థుల త్యాగాల ఫలితంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించి నేటికీ 11 వసంతాలు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న రాష్ట్ర వ్యాప్తంగా అవతరణ దినోత్సవాన్ని పండుగలా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఘనంగా ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, మండల స్థాయి నుండి మొదలుకొని రాష్ట్రస్థాయి వరకు వివిధ రంగాల్లో కృషి చేసిన వారిని రాష్ట్ర ప్రభుత్వం పురస్కారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ ఎం సుమతి, మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ సందీప్, శానిటరీ ఇన్స్పెక్టర్ వి శ్యాంసుందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బంగారు శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ ఏ రాణి, హెల్త్ అసిస్టెంట్ ఎంఏ సమీర్, జూనియర్ అసిస్టెంట్లు రాజ్ కుమార్, ఈ వసంత్, పున్నం చందర్, విమల రాణి, వార్డ్ అధికారులు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గోపికృష్ణ, సిస్టం మేనేజర్ శిరీష్, డేటా ప్రాసెసింగ్ అధికారి బి శ్యాంబాబు, సిస్టమ్ అసిస్టెంట్ వి ప్రభాకర్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ వర్కర్ సిహెచ్ రాజశేఖర్, ఇంచార్జ్ టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఏ రఘురాం, మెప్మా సిబ్బంది, రిసోర్స్ పర్సనల్ ఓబీ లు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మెగా జాబు మేళాను సద్వినియోగం చేసుకోండి

**శ్రీ హర్ష డిగ్రీ కళాశాల చైర్మన్ పల్లె భూమేష్**




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ సహకారంతో జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని శ్రీహర్ష డిగ్రీ కళాశాలలో జూన్ 4న మెగా జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని, ఈ జాబ్ మేళాను శ్రీహర్ష డిగ్రీ కళాశాల విద్యార్థుల పాటు జిల్లాలోని వివిధ డిగ్రీ కళాశాల విద్యార్థులు, నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీహర్ష డిగ్రీ కళాశాల చైర్మన్ పల్లె భూమేష్, టాస్క్ ఆదిలాబాద్ ఇంచార్జ్ దీప లు తెలిపారు. సోమవారం శ్రీహర్ష డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ జాబ్ మేళాలో ఎస్ఎంటి, మేడిప్లేస్, పేటీఎం, జస్ట్ డయల్, కేఫ్ నీలోఫర్, సిటుసి, ఉన్నతి, అనుదీప్ ఫౌండేషన్, వెల్ నెట్, ఎంఆర్ఎఫ్ ప్రొటెక్షన్ లాంటి కంపెనీలు పాల్గొనడం జరుగుతున్నాయన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే విద్యార్థులు వారి ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డు నకలు తీసుకొని రావాల్సిందిగా సూచించారు. వెనుకబడిన విద్యార్థులకు ఇది ఒక సువర్ణ అవకాశమని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పోటు మనోహర్ రెడ్డి, తనుగుల శ్రావణ్, ప్రిన్సిపల్ అనిత ఠాగూర్, ఆర్ లావణ్య, కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి విదేశీ విద్యా పథకం కొరకు దరఖాస్తుల స్వీకరణ

**జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

విద్యా సంవత్సరం 2025 కు గాను తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా విదేశాలలో ఉన్నత విద్య అభ్యసించడానికి అర్హులైన మైనారిటీ (ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలు) విద్యార్థుల నుండి ముఖ్యమంత్రి విదేశీ విద్యా పథకం కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి సోమవారం ప్రకటనలో తెలిపారు. డిగ్రీ (ఇంజనీరింగ్) 60 శాతం మార్కులు ఉండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయుటకు, పిజి లో 60 శాతం మార్కులు వచ్చి పి హెచ్ డి చేయాలనుకునే అభ్యర్థులు మాత్రమే అర్హులని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు స్ప్రింగ్ సీజన్ 2025 (జనవరి 1, 2025 నుండి జూన్ 30, 2025 వరకు) లో ఎంపిక చేయబడిన విదేశీ విశ్వవిద్యాలయాలను అడ్మిషన్ పొంది ఉండాలని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు తమ ధ్రువపత్రాలలో ఆన్ లైన్ లో%www.telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా జూన్ 30 లోపు దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు ప్రతులను జూలై 5 లోగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని ఎఫ్- 5 లోని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. అమెరికా, కెనడా, బ్రిటన్, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, సింగపూర్, న్యూజిలాండ్, సౌత్ కొరియా దేశాలలో అడ్మిషన్లు పొంది ఉండాలని తెలిపారు. ఆసక్తి అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సామాజిక బాధ్యతగా నిరుద్యోగులకు శిక్షణ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సింగరేణి సిఎండి ఎన్ బలరాం సూచనల మేరకు సింగరేణి యాజమాన్యం స్థానికంగా ఉండే నిరుద్యోగ యువతకు లబ్ధి చేకూర్చు దిశగా, సామాజిక బాధ్యతగా స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తుందని ఏరియా జిఎం జి దేవేందర్ తెలిపారు. సోమవారం పట్టణంలోని స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రంలో సింగరేణి ఏరియా సిఎస్ఆర్, రీజనల్ డైరెక్టరేట్ అఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ప్రినర్షిప్(ఆర్డిఎస్డిఇ), హైదరాబాద్ ఆద్వర్యంలో సోలార్ టెక్నీషియన్ కోర్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సోలార్ టెక్నీషియన్ కోర్సును ప్రారంభించడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక నిరుద్యోగ యువత, సింగరేణి ప్రభుత్వ ప్రాంత పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణ అనంతరం ప్రతి ఒక్కరు స్వయ ఉపాధి దిశగా అడుగులు వేస్తూ, తమ భవితకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, జిఎంవిటిసి మేనేజర్ శంకర్, జిఎంవిటిసి అసిస్టెంట్ ట్రైనింగ్ మేనేజర్ అశోక్, సోలార్ టెక్నీషియన్ శిక్షకులు ప్రవీణ్ కుమార్ లు పాల్గొన్నారు.




## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ్ చందర్ నాయక్,**

**అలరింపజేసిన చిన్నారుల సంస్కృతిక కార్యక్రమాలు**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



మహబూబాబాద్ కలెక్టరేట్ ఆవరణంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ్ చందర్ నాయక్, ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విప్ ప్రజలను ఉద్దేశిస్తూ జిల్లా ప్రగతి గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ సంస్కృతి, విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఈ సందర్భంగా విప్ డాక్టర్ జాటోత్ రామ్ చందర్ నాయక్ చేతులమీదుగా రైతులకు విత్తనాలను పంపిణీ పంపిణీ చేశారు. అంతకుముందు పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు అర్పించిన త్యాగధనులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, శాసనసభ్యులు డాక్టర్ భూక్యమురళీ నాయక్ , అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కె.వీర బ్రహ్మాచారి, డీఎఫ్ఓ విశాల్, స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



తెలంగాణ రాష్ట్ర 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయం, క్యాంపు కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకు ముందు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోత్కు సుదర్శన్ , నాయకులు మంద తిరుమల్ రెడ్డి, పైడిమల్ల నర్సింగ్ లు మాట్లాడుతూ, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం 1400 మంది విద్యార్థుల ఆత్మ బలిదానా లను చూసి చలించి సోనియా గాంధీ ఆంధ్ర ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసినప్పటికి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ అని కొనియాడారు. తెలంగాణ కోసం తొలిదశ ఉద్యమంలో పోరాటం చేసి తుపాకీ తూటా తాకినా లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడిన గొప్ప నాయకుడు కాక వెంకట స్వామి అని గుర్తు చేశారు. కాకా తనయులు చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకట స్వామి తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రం సాధించడంలో ముందు వరుసలో నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నేరువట్ల శ్రీనివాస్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డం రజిని, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరు లక్ష్మణ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి జమీల్, పట్టణ ఉపాధ్యక్షులు కనకం రాజు, గుడ్ల రమేష్, సంగి సదానందం, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు ఎండి ఆఫీస్, పట్టణ ప్రధాన కార్యదర్శి బూడిద శంకర్, సేవాదల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా, పట్టణ సేవాదళ్ అధ్యక్షులు ఉదయ్, రాయబారపు కిరణ్, జమాల్పూరి నర్సోజి, మహంత్ అర్జున్ లు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి/మందమర్రి:-

తెలంగాణ రాష్ట్ర 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఆవిర్భావ వేడుకల్లో పార్టీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ అమరవీరులకు, బిజెపి దివంగత నేత సుష్మ స్వరాజ్ కు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినాక మిగులు బడ్జెట్ లో ఉన్న రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూ, కాంగ్రెస్ పార్టీ తన స్వలాభం కోసం కేవలం ఎన్నికల్లో గెలవడానికి 6 గ్యారంటీలు, 66 అబద్ధపు హామీలు ఇచ్చి, రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ఎన్నికల్లో గెలిచి 18 నెలలు గడుస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బిజెపి ప్రశ్నిస్తే, ప్రభుత్వం అప్పుల్లో ఉందని ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి పైస లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనడం సిగ్గుమాలిన మోసపూరిత చర్యగా అభివర్ణించారు. చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని, మరలా ఎన్నికల్లో అమలు చేయగల హామీలు ఇచ్చి, పోటీలో నిలవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మున్నారాజా సిసోడియా, పురుషోత్తం జాజు, గోలి రాము, పట్టి వెంకటకృష్ణ, తుల ఆంజనేయులు, అమిరిశెట్టి రాజ్ కుమార్, పానుగంటి మధు, మోటపలుకుల తిరుపతి, జీవీ ఆనంద్ కృష్ణ, ముదాం మల్లేష్, జోగుల శ్రీదేవి, బోయిని హరికృష్ణ, నాగుల రాజన్న, రెడ్డిమల్ల అశోక్, కుర్రె చక్రి, కాశెట్టి నాగేశ్వర్ రావు, కర్రె లచ్చన్న, లావణ్య పాల్గొన్నారు. మందమర్రిలో.. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో గల బిజెపి పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మల్యాల రాజమల్లు, మేకల రమేష్, రొడ్డ మోహన్, రంగు శ్రీనివాస్, బొడ్ల భూపతి, గొల్లపల్లి ఓదెలు, శనిగారపు శ్రీనివాస్, కుమారస్వామి, దుర్గం సత్యంబాబు, గణపతి, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## ఆరు దశాబ్దాల పోరాటం..

# అమరవీరుల త్యాగాల ఫలితం రాష్ట్రం ఏర్పాటు

### తెలంగాణలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

### తెలంగాణ రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి






ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రాంత ప్రజల పోరాటాలు, వేలాదిమంది అమరవీరుల త్యాగాల ఫలితంగా సోనియాగాంధీ చొరవతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సుగమమం అయిందని సీనియర్ నాయకుడు, తెలంగాణ రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వివరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహించా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండలి పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, డిసిపి అక్షాంష్ యాదవ్‌తో కలసి పోలీసుల వందనాన్ని స్వీకరించారు. తెలంగాణ తల్లి, మహనీయుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాలు అర్పించారు. అనంతరం జాతీయ పతాకావిష్కరణ గావించారు. తదుపరి జిల్లా ప్రగతిపై ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జరుగుచున్న వేడుకలకు విచ్చేసిన జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, జిల్లా న్యాయమూర్తులకు, స్వాతంత్ర్య సమర యోధులకు, అధికారులకు, అనధికారులకు, పాత్రికేయులకు, విద్యార్థినీ, విద్యార్థులకు జిల్లా ప్రజలందరికి నా హృదయపూర్వక శుభాకాంక్షలను తెలియజేశారు. దశాబ్దాల కల తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం. ఆరు దశాబ్దాల పోరాటం, అమరవీరుల త్యాగాల ఫలంగా 2014 జూన్ 2న 29వ రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగానే కాదు, ప్రపంచం నలు మూలలో ఉన్న తెలంగాణ ప్రజలు రాష్ట్ర అవతరణ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా వారందరికీ రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలను తెలియజేస్తు న్నానన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనే కాకుండా, ప్రపంచస్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ –2047 విజన్‌తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ – 2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించానన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా అభివృద్ధి కోసం నిర్వహించబడుతున్న పథకాలు వాటి పురోగతిపై సమగ్రంగా వివరించారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి, అడిషనల్ డి.సి.పి లక్ష్మీ నారాయణ,జెడ్పీ సి. ఈ. ఓ శోభా రాణి, ఏ సి పి రాహుల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబు రావు, ఆర్డీవో కృష్ణా రెడ్డి, డిఆర్ డి ఓ నాగిరెడ్డి, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, అన్ని శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం మండలంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా మండల అధికారులు బోర్డర్ లో గల అమరవీరుల స్థూపం వద్ద ఘన నివాళులు అర్పించారు,అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి కడారి విజయ్ భాస్కర్ రెడ్డి,తహశీల్దార్ కార్యాలయం నందు,తహశీల్దార్ మద్దెల రమాదేవి,పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ వెంకన్నతో పాటుగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలో జెండా ఎగురవేసి తెలంగాణ విశిష్టతను వివరించారు.గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలు జెండా ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్ రమాదేవి,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు నవీన్ కుమార్,మైథిలి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు,సీపీఎం పార్టీ మండల కార్యదర్శి కిలారీ సురేష్,టీడీపీ కార్యదర్శి కొంగర జగన్,వైఎస్ఆర్సీపీ అద్యక్షులు షేక్ మౌలాలి, మాజీ ఎంపీటీసీ రమేష్,సూపర్డెంట్,ఎపీఓ క్రిష్ణకుమారి,యుడిసీ,జూనియర్ అసిస్టెంట్స్ పాసంగులపాటి కోటేశ్వరరావు,రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా జనసేన పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

### జెండా ను ఆవిష్కరించిన రాష్ట్ర జనసేన పార్టీ ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి లోని జనసేన పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్ , పార్టీ కార్యాలయంలో తెలంగాణ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేమూరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన ఎప్పటికీ మర్చిపోలేని చరిత్ర. ఈ గొప్ప తెలంగాణ రాష్ట్రం ఎన్నో త్యాగాలు, కష్టసుఖాల మధ్య నిర్మాణం పొందిందని తెలిపారు. పోరాటం ప్రజల ఐక్యతకు సాక్ష్యం. తెలంగాణ ప్రజల ఆకాంక్షల్ని నిజం చేయాలన్న దృక్పథం జనసేన పార్టీకి ఎల్లపుడు ఉంది అని అన్నారు.అలాగే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణపై ఎంతో ప్రేమ చూపిస్తున్నారు అని శంకర్ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ప్రతి సందర్భంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గళం విప్పారు. భవిష్యత్తులో జనసేన పార్టీ తెలంగాణ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించబోతోంది. అనడంలో ఎటువంటి సందేహం లేదని తెలిపారు. ఈ విషయంలో మన నేత పవన్ కళ్యాణ్ మార్గదర్శనం మాకు బలాన్ని ఇస్తోంది," అని స్పష్టం చేశారు. తెలంగాణలో జనసేన కార్యకర్తలకు భరోసా ఇచ్చే విధంగా పార్టీ నిర్మాణం అతి త్వరలో జరుగుతోంది. ప్రతి కార్యకర్తకు గౌరవం ఉండేలా, ప్రజల సమస్యలపై పోరాటం చేసేలా జనసేన తర్వలోనే బలంగా ఎదుగుతుంది దానికి సంబంధించిన కార్యాచరణ ఇప్పటికే మొదలైందని " అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వీర మహిళ నాయకులు కావ్య మండపాక , శిరీష , అనిత, గాలి ద్రాక్షాయణి , జనసేన నాయకులు, యడమ రాజేష్, మండలి దయాకర్, మాధవరెడ్డి, కొల్లా శంకర్ భోగాది వెంకటేశ్వరరావు , కార్యకర్తలు, రామలింగం జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని స్ఫూర్తిదాయకంగా జరిపారు.



వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ తెలంగాణ వైద్య సేవ సదుపాయాల మౌలిక వసతులు సదుపాయాల కల్పన ఆధ్వర్యంలో కేంద్రీయ ఔషధ గిడ్డంగి భావన నిర్మాణాన్ని శంకుస్థాపన చేస్తున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆర్డిఓ కృష్ణారెడ్డి అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు. టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

## చరిత్ర తిరగరాసిన రోజు ఎందరో అమరవీరుల త్యాగ ఫలం రాష్ట్రం : బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరిన రోజు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని ప్రతి డివిజన్లో ఆయన స్థానిక నాయకులు సదస్సు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల స్వప్నం సాకారం అయ్యేందుకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ చొరవే కారణమన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది తెచ్చింది కాంగ్రెస్సే అన్నారు. అందుకు కృతజ్ఞత తో కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు గెలిపించారన్నారు. ఇక్కడ ప్రజల ఆకాంక్షల తో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ , బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఏస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు...

## సందర్శకులు శిల్పారామంకు విచ్చేసి చేనేత హస్త కళాకారులను ప్రోత్సహించాలి

### భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి.

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



సోమవారం యాదగిరిగుట్ట లోని మినీ శిల్పారామంను భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ కిషన్ రావు కలసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పచ్చదనం గా శిల్పారామం ను చూసి ముఖ్య అతిథులు సంతోషం వ్యక్తం చేశారు. చేనేత హస్త కళాకారులకి యాదగిరిగుట్టలో ఒక వేదిక దొరకడం చాలా ఆనందంగా ఉందని కొనియాడారు. గుట్టకు వచ్చే సందర్శకులు శిల్పారామం ను కూడా విచ్చేసి చైనా హస్తకలకారులను ప్రోత్సహించవలసిందిగా వారు కోరారు. అనంతరం బోటింగ్‌ను తిలకించారు.

## భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

"మొదటి పేజీ తరువాయి"



గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ –2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందనీ, పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచ స్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరి పాలన లక్ష్యాలుగా తెలంగాణ రైజింగ్ –2047 విజన్ పాలసీ రూపోందించా మన్నారు. ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను సిద్ధం చేసిందని అన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ను ప్రక్షాళన చేసి, గ్రూప్ పరీక్షలు విజయ వంతంగా నిర్వహించామని, నిరుద్యోగ యువతకు భవిష్యత్తుపై ఆశలను కల్పిస్తూ ఏడాది కాలంలోనే 55 వేలకు పైగా ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేసి నియామక పత్రాలను అందజేశామని తెలిపారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన పర్యావరణహిత ఇంధనాన్ని అందుబాటులో ఉంచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 ను రూపొందించిందని, ఇందులో భాగంగా 2030 నాటికి 20 వేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన పునరుత్పాదక ఇంధన వనరుల ఆధారిత విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రఘునాధపాలెం మండలంలో రైతులకు సాగునీరు అందించేందుకు ప్రత్యేకంగా మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని ప్రతిపాదించి రికార్డు సమయంలో పూర్తి చేసి, చెరువులను నింపి ఆయకట్టు స్థిరీకరణ సాధించామని అన్నారు. మున్నేరు నది నుండి పాలేర్ లింక్ కెనాల్ వరకు 102 కోట్ల 92 లక్షల అంచనా వ్యయంతో లింక్ కెనాల్ నిర్మాణానికి టెండర్లు పిలిచినట్లు తెలిపారు. ఖమ్మం నగరాన్ని వరదల నుండి కాపాడడానికి మున్నేరు నది కిరువైపులా ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి 525 కోట్ల 36 లక్షలతో చేపట్టగా, పనులు వేగంగా జరుపుతున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో నూతనంగా 5 వేల 298 కుటుంబాలకు రేషన్ కార్డ్ లు జారీ చేశామని అన్నారు. ఉగాది పర్వదినం నుండి ఖమ్మం జిల్లాలో తెల్ల రేషన్ కార్డులు ఉన్న 3 లక్షల 84 వేల 734 కుటుంబాలకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున నెలకు 66 లక్షల 64 వేల 572 కిలోల సన్న బియ్యాన్ని 748 చౌక ధరల దుకాణాల ద్వారా సరఫరా చేస్తున్నామని అన్నారు. కళ్యాణ్ లక్ష్మి , షాదీ ముబారక్ పథకాల క్రింద ఆడపిల్ల వివాహాల నిమిత్తం ప్రభుత్వం గత సంవత్సరంలో 5 వేల 72 మంది లబ్ధిదారులకు 50 కోట్ల 77 లక్షల 88 వేల 352 రూపాయలు పంపిణీ చేసిందని అన్నారు. కోదాడ-ఖమ్మం నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణం 1583 కోట్లతో పూర్తి చేసుకున్నామని, ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ నాలుగు వరుసల జాతీయ రహదారి పనులు నాలుగు ప్యాకేజీల్లో 2925 కోట్లతో పనులు 90 శాతానికి పైగా పూర్తయినట్లు తెలిపారు. ఖమ్మం పట్టణ ముఖ ద్వారమున ఉన్న మున్నేరు నదిపై 180 కోట్లతో తీగల వంతెన నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోనీ ఖిలా రోప్ వే, పాలేరు లేక్ పార్క్, నేలకొండపల్లి బౌద్ధ స్తూపం, ఇతర పర్యాటక ప్రాంతాల అభివృద్ధికీ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన అమర వీరుల కుటుంబ సభ్యులను డిప్యూటీ సీఎం సన్మానించారు. దేశ భక్తి గేయాలపై చిన్నారులు ప్రదర్శించిన ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. వివిధ శాఖల ద్వారా అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమం ప్రతిబింబించేలా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, పౌర సరఫరాలు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ శాఖల, గృహ నిర్మాణం, రవాణ, అటవీ శాఖలకు సంబంధించిన శకటాలను ప్రదర్శించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకల సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో వ్యవసాయ, ఉద్యానవన, వైద్య ఆరోగ్య, గ్రామీణ అభివృద్ధి, అటవీ, విద్యుత్, మైనార్టీ శాఖల ద్వారా స్టాల్స్ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సిపి సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు,నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా, డి.ఆర్.ఓ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, ఖమ్మం ఆర్డీఓ. నరసింహా రావు, సంబంధిత అధికారులు, తెలంగాణ అమరవీరుల కుటుంబాల సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జెఎన్‌టీయూహెచ్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

### ఉపకులపతి డా. టి. కిషన్ కుమార్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ (జెఎన్‌టీయూహెచ్), దేశభక్తి పరవశతతో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ గ్రంథాలయం సమీపంలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పరిపాలన భవనం సమీపంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహానికి వందనం చేశారు. అనంతరం పాలక భవనం వద్ద ఉపకులపతి డా. టి. కిషెన్ కుమార్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపకులపతి తెలంగాణ రాష్ట్ర ప్రగతిశీల ప్రయాణాన్ని ప్రస్తావిస్తూ, నూతన రాష్ట్ర నిర్మాణంలో విద్యా సంస్థల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. పరిశ్రమలకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయడంలో, జె-హబ్ వంటి ప్లాట్‌ఫామ్‌ల ద్వారా అభివృద్ధికి దోహదపడటంలో జెఎన్‌టీయూహెచ్ ఉంటుంది. వనపర్తి, మహబూబాబాద్ , పాలేరు, మంతని లలోని ఉపకేంద్రాల ద్వారా నాణ్యమైన విద్య అందరికీ చేరేలా చేస్తున్నట్టు తెలిపారు. పరిశీలనాత్మకమైన ఆలోచనలతో పాటు సృజనాత్మకతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, స్వాతంత్రం తరువాత 1948లో హైదరాబాదు రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనమైందని, నైజాం పాలనలో తెలంగాణ ఉండటంతో నాటి పాలన, అభివృద్ధిలో వ్యత్యాసాలు ఏర్పడ్డాయని చెప్పారు. 1969 ఉద్యమాన్ని, విద్యార్థి నేత రవీంద్రనాథ్ వంటి వీరుల త్యాగాలను గుర్తు చేస్తూ, విద్య తోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టర్ డా. విజయ్ కుమార్ రెడ్డి, విశ్వవిద్యాలయ డైరెక్టర్లు, బోధన-బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999